THE ANDHRA PATRIKA MADRAS.

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మద రాసు 1.

ఆంధ్రపత్రిక

J20632

శ్రీ మద్భగవ
గ్రంథకర్త,
శ్రీ కాశీనాథుని నాగేశ్వరం.
ఆరవ ముద్రణము
వెల రు. 4-0-0 పోస్టేజి రు. 0-10-
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 234 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. మంగళవారం 27-11-1951 వెల 1 అణా, హోలీ 0-1-2.

"ఆక్షేపణలు తెలిపి ఇతర పార్టీ అభ్యర్థులను తొలగించడం మా ఆభిమతం కాదు"

బొంబయిలో సోషలిస్టుపార్టీ నిమ్నజాతి ఫెడరేషన్ మైత్రి

కాంగ్రెస్‌ప్రభుత్వ విధానాలపై అశోక్ మెహతా, అంబేద్కర్ గార్ల తీవ్రవిమర్శ

బొంబాయి, నవంబర్ 25: బొంబాయిలో సోషలిస్టు పార్టీకీ, నిమ్నజాతి ఫెడరేషనుకూ కుదిరిన మైత్రి, కాంగ్రెసు పరిపాలనకు తాళం పాడబోయే భరత వాక్యానికి తొలి పలుకని డా॥ అంబేద్కర్, అశోక మెహతాగార్లు నేడిక్కడ ఉద్ఘాటించారు.

శివాజీ పార్కులో లక్షన్నర మందికి పైగా ప్రజలు పాల్గొన్న ఒక ఎన్నికల ప్రచార సభలో ఉపన్యసిస్తూ పీఠీ విశ్వాసాన్ని వెల్లడించారు. తమ ఉభయ పక్షాల మైత్రి కేవలం తాత్కాలిక ప్రయోజనాల కొరకు క్రమపద్ధతి లేకుండా కుదిరిన ఒప్పందం కాదని వారు అన్నారు.

చేపాటిలో పండితనెహ్రూ కాంగ్రెసు ప్రచారాన్ని ప్రారంభించిన కొన్ని గంటలలోనే ఈ సభ జరిగింది. సోషలిస్టులు, నిమ్నజాతి ఫెడరేషన్ సభ్యులు కలిసి నగరంలో అనేక ప్రదర్శనలు జరపటంతో నగరంలో ఎన్నికల సందడి ఉచ్చస్థాయిని అందుకున్నది.

ఉభయ పార్టీల మైత్రినీ, దేశ పరిస్థితులనూ ప్రస్తావిస్తూ సోషలిస్టు నాయకుడు అశోక్ మెహతా ఈ విధంగా అన్నారు: "తక్షణం సాంఘిక సంస్కరణ జరగాల్సిన అంశంలోనే కాక అనేక ఇతర విషయాల్లోకూడా ఉభయ పక్షాలకూ చాలా దగ్గరి వికాభిప్రాయం ఉన్నది. మా సమ్మేళన భావాలు రాష్ట్ర సంక్షేమాన్ని బలపరుస్తుంది."

కాంగ్రెసుపై అంబేద్కర్ నిశిత విమర్శ

డా॥ అంబేద్కర్ తన ప్రసంగంలో కాంగ్రెసు సంస్థను అతి తీవ్రంగా విమర్శించారు. పాపం పండి బద్దలవుతున్నట్లుగా, దోమ భూయిష్ఠమయిన ఆ సంస్థ కూలిపోతున్నదనీ, దాని నెవ్వరూ కాపాడలేరనీ ఆయన అన్నారు. నిమ్నజాతులకు తాము చేసిన దేమిటో వివరిస్తూ అధికారిత్యా ప్రకటన చేయవలసిందని ఆయన ప్రభుత్వాన్ని సవాలు చేశారు.

నెహ్రూ విదేశాంగ విధానాన్ని వివరిస్తూ రష్యా, చైనాలపట్ల ఆయన్ను తాను అప్పజే ప్రతిఘటించానని, అయితే హిందూ న్యాయశాస్త్ర సవరణబిలను తయారు చేయటంలో నిమగ్నులై ఉన్నందువల్ల ఆ అంశం మీద తాజీనామా చేయలేదనీ అన్నారు. కాశ్మీర్ విధానాన్నికూడా ఆయన విమర్శించారు.

అసలు కాంగ్రెసుసంస్థ నెహ్రూని బలపరచటమే లేదనీ, నిన్నటివరకూ టాండన్‌గారిని అనుసరించిన కాంగ్రెసు వారంతా ఎన్నికలకోసం నెహ్రూ వెనక చేరారనీ, ఎన్నికలు కాగానే వారాయన్ను బయటికి గెంటవచ్చునని ఆయన అన్నారు.

బొంబై సోషలిస్టు ప్రదర్శనపై దౌర్జన్యం

పోలీసు కాల్పులు: 32 మంది అరెస్టు

బొంబాయి, నవంబరు 25: నేటి సాయంత్రం బొంబాయినగర మధ్య భాగంలో ఊరేగింపు జరుపుతున్న సోషలిస్టులపై కొందరు దౌర్జన్యవారులు రాళ్లు, సోడాబుడ్లు, ద్రావకపుబుడ్లు విసిరి దౌర్జన్యంచేశారు. అల్లరిని అణచటానికి వచ్చిన పోలీసులమీద కూడా రాళ్లుపడ్డందువల్ల వాళ్లు లాఠీ ఛార్జి చేశారు. కాని ప్రయోజనం లేకపోయినందువల్ల 6 సార్లు కాల్పులను జరపవలసి వచ్చింది.

రాళ్లదెబ్బలు 6 మంది పోలీసులకూ, ఇద్దరు ఇతర వ్యక్తులకూ తగిలినవి. మరొక వ్యక్తికి తుపాకిదెబ్బ తగిలినట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంలో పోలీసువారు ఒక ప్రముఖ కాంగ్రెసువాదితో సహా 32 మందిని అరెస్టుచేశారు. ఆ కాంగ్రెసువాది బొంబాయి కార్పొరేషన్‌లో సభ్యుడుకూడా.

కాడీ సంపులను పెదరగొట్టిన తరవాత పోలీసులు సోషలిస్టు ప్రదర్శనకు కాపలాఉండి నడిచారు. నేటి రాత్రంతా ఆ సంఘటన జరిగిన ప్రాంతంలో పోలీసుగస్తీ ఏర్పాటు చేయబడ్డది.

నెహ్రూ నామినేషన్‌పై ప్రత్యర్థిసవాలు

అలహాబాద్ హైకోర్టులో దరఖాస్తు

అలహాబాద్, నవంబరు 26: అలహాబాద్ జిల్లా నుంచి పార్లమెంటుకు ప్రధాని నెహ్రూ, ప్రకృతి సంపదల శాఖామంత్రి శ్రీ ప్రకాశ్, మసూరియా నీన్ గార్లు కాంగ్రెసు అభ్యర్థులుగా దాఖలుచేసిన నామినేషన్లు చెల్లవని నిర్ధేశించవలసినదిగా విజ్ఞప్తిచేస్తూ సోంధూమహాసభ అభ్యర్థి ఎల్. సి. ధుర్చే గారు నేడు అలహాబాద్ హైకోర్టుకు దరఖాస్తు పెట్టుకున్నారు.

నామినేషన్ స్క్రూటినికి నిర్నయించబడ్డ గడువుకి ఒకగంటముందు- 27 వ తేదీ ఉదయం 10 గంటలకువిచారణ చేయటానికి న్యాయాధిపతులు నిశ్చయించారు.

పెప్సూలో నామినేషన్లు

కర్నూల్, నవంబరు 25: ఈ జిల్లాలో ప్రజా ప్రతినిధిసభకు ఉన్న రెండుస్థానాలు రాష్ట్ర శాసనసభకు ఉన్న 5 స్థానాలకుగాను 76 నామినేషన్లు దాఖలైనాయి.

ఎ. బి. పెట్టిగారి సంచారం

మద్రాసు ప్రభుత్వ వ్యవసాయ శాఖామాత్యులు ఎ. బి. పెట్టిగారు డిశెంబరు 3 వ తేదీన కాలికట్ జిల్లా 5 వ తేదీకి మద్రాసుకు తిరిగివస్తారు.

పోటీపడి విజయం సాధించుటమే వాంఛనీయమని నెహ్రూ ప్రకటన

కాంగ్రెస్ అధ్యక్షునకు కొచిన్ తిరువాన్కూర్ ప్రజల అఖండస్వాగతం

కొట్టాయమ్, నవంబరు 25: "భారతదేశ ప్రజలందరు ఒక్కటే. ఉత్తరంలో హిమాలయాలనుండి, దక్షిణంలో కన్యాకుమారి అగ్రంవరకు ఉన్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ కూడా కొంచెం ఇంచుమించుగా ఒక్కటే" అని కాంగ్రెసు అధ్యక్షుడు పండిత జవహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ నొక్కి చెప్పారు.

నేటి అపరాహ్నం ఇక్కడి జిల్లా కోర్టు మైదానంలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ పండితజీ నెహ్రూ పై విధంగా చెప్పారు: ఆ మైదానంలో అమర్చిన 10 అడుగుల ఎత్తయిన వేదికపైకి ఎక్కుతూఉండగా సమావేశానికి హాజరైన రెండులక్షలమంది ప్రజలు దిక్కులు పిక్కటిల్లేటట్లు జయధ్వానాలు చేశారు. ప్రభుత్వ భవనం నుండి మైదానంవరకు ఆయన కొరులో నిలబడివచ్చారు. ఆయన దర్శనార్థం రహదారికి ఇరువైపున ప్రజలుక్రిక్కిరిసి ఉన్నారు. కాంగ్రెసు అధ్యక్షుని రాక సందర్భంలో నగరంలోని సినిమా థియేటర్లన్నీ మాటినీ ప్రదర్శనాలు రద్దుచేసినవి.

ప్రధాన మంత్రి పండిత నెహ్రూ లాంచిలో సరిగా 2.30గంటలకుకొట్టాయమ్ చేరుకున్నారు. లాంచినుండి దిగగానే నగర మ్యునిసిపల్ చైర్మన్ ఆయనమెడలో పూలమాలవేసి స్వాగతమిచ్చారు. అక్కడినుండి నెహ్రూ ప్రభృతులు ప్రభుత్వ భవనానికివెళ్లారు.

జిల్లాకోర్టు మైదానంలో 45 నిమిషాలసేపు చేసిన ప్రసంగంలో కాంగ్రెసు అధ్యక్షుడు పండిత నెహ్రూఇంకా ఇలా చెప్పారు:-

"నేను కొలదిరోజులక్రిందట హిమాచల ప్రదేశ్‌లో పర్యటించాను. అదితిరువాన్కూరు - కొచ్చిన్ కు చాలదూరంలో ఉన్నది. అయినా అక్కడకూడా భారతదేశానికి చెందిన ఇట్టి సమస్యలనే ఎదుర్కొన్నాను. అక్కడ ఉన్న ప్రజలేతే నేమి, ఇక్కడకు వచ్చినప్పుడైతేనేమి మనదేశం ఎంతో సువిశాలమైనదనీ ఎంతో గొప్పదనీ నాకు అవగతమౌతున్నది. భారతదేశంతప్ప నాకు మరొక చింతలేదు. మన దేశంలోని వైవిధ్యం నన్ను ముగ్ధుణ్ణి చేస్తున్నది. వివిధప్రాంతాలలో నివసించినప్పటికీ మనమంతా భారతదేశ పౌరులమే. భారతదేశ పౌరులు కావడం ఒక మహాభాగ్యమని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. భారతదేశ మంతటినీ ఏకఖండంగా, వివిధ ప్రాంతాలకు చెందిన వారిని తోడిపౌరులుగా భావించుకోవాలి. మన దేశానికి సేవ చేయడం మనవిధి. దేశప్రతిష్ఠకు భంగకరమైన పనులు మనం చెయ్యకూడదు. మన దేశంలో అనాదిగా ఎన్నో మతాలవారు ఉంటున్నారు. దేశాభివృద్ధికి ఇన్నిమతాలవారు శాంతియుతంగా జీవించడం అవశ్యకం.

"మతిప్రసక్తిలేని రాజ్యాంగం కలకొల్పి నంతమాత్రం చేత మనకు మతంతో నిమిత్తంలేదని కోరు. ఎట్టి పాక్షికభావాలు లేకుండా అన్నిమతాలను మనం సమానంగా గౌరవిస్తున్నాము నే దానికి అర్థం. ఇతర మతాలవారిని తిన్నతో సమానంగా గౌరవించేవారు తమమతాన్ని గౌరవిస్తున్నట్లే నని అశోకచక్రవర్తి 2,500 సంవత్సరాల క్రిందట చెప్పారు. ఇతర మతాలపట్ల గౌరవం లేనివారికి తమ మతంపట్ల కూడా లేదనే.

"కులభేదాలు, ఇతర భేదాలు వివిధ వర్గాలవారిమధ్య ప్రతిబంధకాలుగా ఉన్నవి. భారతదేశపు విశిష్టమైనదీ విశ్వజనీయతతో ఈ నిర్భేదాలను తొలగించడానికి మనం పూనుకొనవలసి ఉన్నది. భారతదేశ స్వాతంత్ర్యము, సంస్కృతి మన అందరి సమష్టిసొత్తు. మన దేశం చిరకాలం. ప్రజలను అర్థికంగా అభివృద్ధి పరచవలసిన అవ్యవసరం ఈ నాడు ఉన్నది. కూడుగుడ్డవంటి కనీసపు అవసరాలకూడా మనకు కర్వసి లేవు. దేశసంపద ఏ కొలదిమంది వ్యక్తులకో భుక్తం కావుండా చూచుకున్నాడు దేశాన్ని అభివృద్ధి పరచగలము.

ప్రజలందరికి సౌభాగ్యం చేకూరినట్లు చేయడానికిగాను అధికోత్పత్తి చేయడమేకాక, అది ప్రజలందరికి లభించేటట్లు చూడాలి. ఇందుకు ప్రణాళికలు అవసరం. కాంగ్రెసు ప్రభుత్వం తయారు చేసిన పంచవర్ష ప్రణాళిక ప్రయోజనం ఇదే. దానిని అభివృద్ధి పరచుకొంటూ విజయవంతంగా అమలుపరచినట్లయితే మనం అభివృద్ధి చెందగలము.

మత్తయ్ నామినేషన్ నిరాకరణ

"లోగడ నాసహచరుడు గా కేంద్రమంత్రిగా వ్యవహరించిన డా॥ జాన్ మత్తయ్ ఈ నియోజక వర్గంలో దాఖలు చేసిన నామినేషన్ నిరాకరించబడినది. న్యాయశాస్త్రరీత్యాచిక్కు

2-వ పేజీ చూడుడు

కాంగ్రెసు ప్రతికక్షుల నిరర్థక ప్రతిఘటన

కలకత్తా బహిరంగసభలో సంక్షోభం

కలకత్తా, నవంబరు 25: దక్షిణ కలకత్తాలో హజారా పార్కులో పశ్చిమబెంగాలు కాంగ్రెసు ప్రెసిడెంటయిన అతుల్యఘోష్‌గారు నేడు కాంగ్రెసుపార్టీ ఎన్నికల ప్రచారమును ఉపక్రమించుటకై బహిరంగసభ సమావేశపరచిరి. ఘోష్ గారు ఉపన్యసిస్తూ గత 4 సంవత్సరముల నుండియు కాంగ్రెసు ప్రభుత్వము సాధించిన సత్కార్యములను వివరిస్తూ ఉండగా సభలో కొందరు అల్లరులు శేకలు పాగించారు. పోటాపోటీలు పడుచున్న భిన్నవర్గాలవారు కలియబడి పోట్లాడుకొన్నారు. ఒకనికి తీవ్రమైన గాయాలైనాయి. అంతట ఘోష్‌గారు సభ సమాప్తంచేశారు. అనంతరం ప్రతికూలవాదులు అక్కడ సమావేశమైన సభలో ఉపన్యసించి కాంగ్రెసు పార్టీవారికి వోట్లు యివ్వరాదని చెప్పారు.

కలకత్తాలో ప్రజాపార్టీసభ బీభత్సం

కలకత్తా, నవంబరు 25: కలకత్తాకు 30 మైళ్ల సమీపంలో హుగ్లీ జిల్లాలో బనస్బెరియాలో కిసాను మజ్దూరు ప్రజాపార్టీసభ యొకటి నేడు జరిగింది. ప్రజాపార్టీ నాయకుడగు నిర్మల సేనుగారు ఉపన్యసిస్తూ ఉంటే, కొందరుసభలో అల్లరిచేసి రాళ్లు విసిరారు. ఎవరికీ దెబ్బలు తగులలేదుగాని సభావేదిక మీద శిథిలగ్రహీంయంత్రం చెడిపోయింది. ఈ బీభత్సంమూలంగా సభ జరుగకుండా చెల్లాచెదరైంది.

మరో నాలుగేళ్లలో ఏడాదికి 120 రైలుఇంజన్లనిర్మాణావకాశం

'చిత్తరంజన్' యంత్రాగారంలో సాగుతున్న పని వివరిస్తూ రైల్వేమంత్రి ప్రకటన

చిత్తరంజన్, నవంబర్ 25: "పాత ఇంజన్ స్థానంలో అవసరమయే ఇంజన్లన్నిటినీ కూడా మూడు నాలుగేళ్లలో మనమే తయారు చేసుకోగలుగుతాము. ప్రయాణీకుల పెట్టెలు, వాగన్లు మొదలైన అవసరాలను తీర్చటానికి ఒక కర్మాగారాన్ని స్థాపించటానికి పథకాలు వేశాము. అని రైల్వేమంత్రి గోపాలస్వామిఅయ్యంగార్ నేడిక్కడ చిత్తరంజన్ రైల్వే ఫాక్టరీలో దేశబంధు చిత్తరంజన్‌దాసు విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ ప్రకటించారు.

"రైలుపట్టాలు, ప్రయాణీకుల పెట్టెలు, వాగన్లు మొదలైనవాటిల్లో చెడిపోయిన వాటి స్థానంలో ప్రవేశపెట్టటానికై మన అవసరాలకు కావలసిన వాటిని మనమే తయారు చేసుకోగలుగుతున్నాము" అని రైల్వేబోర్డు అధ్యక్షుడు ఎఫ్. జి. భద్వార్ గారు ఈ సందర్భంలోనే మాట్లాడుతూ ప్రకటించారు.

స్వతంత్ర భారతం సాధించిన మహత్తర విజయాల్లో అత్యంత గర్వకారణమయిన సంస్థకు చిత్తరంజన్ వంటి ప్రచండ చైతన్యం గలవ్యక్తి పేరును పెట్టటం కన్నా యుక్తమైన అంశం మరొకటి లేదని కేంద్ర అల్పసంఖ్యాక వర్గాలమంత్రి బిశ్వాస్ గారు ఈ సందర్భంలో మాట్లాడుతూ అన్నారు:

చిత్తరంజన్ కర్మాగారం దేశమంతటికీ గర్వకారణమనీ, అటువంటి సంస్థను నెలకొల్పి, నడుపుతున్నందుకు భారతీయ రైల్వే సిబ్బందిని ప్రశంసించవలసి ఉన్నదనీ, ఇంతి భారీవిత్తులో ఇంతి క్లిష్టకార్యాలను నిర్వహించటంలో భారతీయుల ఇంజనీర్లకు ప్రఖ్యాతి రాగలదనీ గోపాలస్వామి అయ్యంగార్ ప్రశంసించారు.

తన ప్రసంగంలో ఆయన ఇంకా ఈ కింది అంశాలను తెలియ జేశారు:

"1954 నాటికి ఏడాదికి 120 ఇంజన్లను నిర్మించటానికి ఈ కర్మాగారం సంకల్పించుకున్నది. ఇప్పటికి 14 ఇంజన్లను విడిభాగాలతో కూర్చటం పూర్తి చేసింది. ప్రస్తుతం ఇక్కడ తయారవుతున్న పడుకులో సగభాగం ఇంజన్ల విడిభాగాలే. వీటి ధరమొత్తం తయారయే పడుకుధరలో మూడోవంతుఉంటుంది.

నేను రైల్వే మంత్రి నయినప్పటి నుంచి రైల్వే ఆర్థిక వ్యవహారాలను స్థిరంగా ఉండేట్లు చేయ ప్రయత్నించాను. రైల్వేలకు మామూలుగా అవసరమయిన ధనమేకాక పునర్నిర్మాణ కార్యక్రమానికి కావలసిన ధనాన్ని కూడా సమకూర్చాము.

దేశాన్ని అన్ని విధాలా స్వయంపోషకంగా చేయటంలో మొదటి ఎన్నవలసింది ఈ ఇంజన్ల కర్మాగారాన్ని ప్రయాణీకుల పెట్టెల అవసరం ఎక్కువయినందువల్ల, దానికోసం వేరే ఫాక్టరీని పెట్టటానికి కూడా పథకాలు తయారు చేశాము. చెడిపోయిన వాగన్ పెట్టెలు, పట్టాలు మొదలైనవాటి స్థానంలో అవసరమయే కొత్తవాటిని మనం చేసుకో కలుగుతున్నాము. కాని, అందులో కూడా మనకే శక్తిని విస్తరించటం అవసరం" అని ఆయనఅన్నారు.

రైల్వేబోర్డు అధ్యక్షుడు ఎఫ్. జి. భద్వార్ మాట్లాడుతూ రైలు పట్టాలు మొదలైనవాటి భర్తీలో స్వయం పోషకత్వం సాధించమనీ, చిత్తరంజన్ కర్మాగారంలో 7 కోట్లు పెట్టుబడికి సాలుకు అయిదారుకోట్ల విలువగల పడుకుఉత్పత్తి అవుతుందనీ అన్నారు.

బీహారులో మూడువేల నామినేషన్లు

17 రాజకీయపక్షాల పోటీ

పాట్నా, నవంబరు 25: బీహారు రాష్ట్రంలోని 55 ప్రజాప్రతినిధిస్థానాలకు, రాష్ట్రశాసనసభ 330 స్థానాలకు మొత్తం సుమారు 3 వేల నామినేషన్లు దాఖలైనట్లు తెలుస్తున్నది. నామినేషన్లు దాఖలు చెయ్యటానికి నిన్నటి రోజు గడువుదినము. ఇంకా 40 నియోజక స్థానాలనుండి నామినేషన్ల వివరాలు తెలియలేదు. పైనచెప్పిన 3 వేల నామినేషన్లలోనూ రెండువందలకు పైగా గార్డు నామినేషన్లు. నామినేషన్ల పరిశీలనానంతరం, ఇవి ఉపసంహరించబడవచ్చును. వ్యవధి తిక్కుపగాఉండటంవల్ల ఇంకా అనేకమంది నామినేషన్లు వెయ్యలేకపోయినారనీ, కాబట్టి నామినేషన్ల దాఖలుచేసేగడువు పొడిగించవలసిందనీ రామరాజ్య పరిషత్తు కార్యదర్శి గణేష్‌శర్మ, ప్రధాన మంత్రికి తంతిపంపారు. ఈ రాష్ట్రంలో 17 రాజకీయపక్షాలు ఎన్నికలలో పాల్గొంటున్నవి. వాటిపేర్లు, కాంగ్రెసు, సోషలిస్టు, కమ్యూనిస్టు, ఫార్వర్డ్‌బ్లాకు (మార్క్సిస్టు) హిందూ మహాసభ, జనసంఘం, రామరాజ్య పరిషత్తు, గణతంత్రి పరిషత్తు, విప్లవ సోషలిస్టుపార్టీ, ఫార్వర్డు కమ్యూనిస్టు పార్టీ, యునైటెడ్ కిసాన్, వనకబడిన తరగతుల సమాఖ్య, నిమ్నజాతి సమాఖ్య, హరకంద్ పార్టీ, జనతాపార్టీ, లోక్ సేవక సంఘం, కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ, రామ్రాజ్య పరిషత్, ప్రజాప్రతినిధి సభ స్థానాలు కలిసి మొత్తం 379 స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులను నియమించింది. సింగ్‌భంజిల్లాలోని 5 కొండజాతి స్థానాలకు కాంగ్రెసు పోటీ చేయదని తెలుస్తున్నది. సోషలిస్టుపార్టీ మొత్తం 336 స్థానాలలో పోటీ చేస్తున్నది. కైపాల్ సింగ్ యాదవ్ హరకంద్‌పార్టీ, రాజాబహదూర్ యాదవ్ జనతాపార్టీ, అతుల్ చంద్రఘోష్ యాదవ్ లోక్‌సేవక సంఘం చోటాపూర్ స్థానాలన్నింటిలోనూ పోటీచేస్తున్నారు. ధర్భాంగా రాజు, రాజా ఖుర్రా రాజు, మున్నగు భూస్వాములు స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీ 25 స్థానాలలో మాత్రమే పోటీ చేస్తున్నది. ఫార్వర్డ్‌బ్లాకు 82 స్థానాలలో పోటీ చేస్తున్నది. కాంగ్రెసు ఫిక్కరించిన 30 మంది కాంగ్రెస్ అభ్యర్థులలో పోటీ చేస్తున్నారు.

వచ్చేఏడాది దేశం మొత్తంమీద 70 లక్షలటన్నులఆహారధాన్యంలోటు

భర్తీ చేయడానికి కేంద్రప్రభుత్వం కృషి వివరిస్తూ రాష్ట్రాహార శాఖోద్యోగి ప్రకటన

మద్రాసు, నవంబరు 26: "వచ్చేఏడు భారతదేశమంతటా 70 లక్షలటన్నుల ఆహార ధాన్యాలలోటు రాగలదని భారతప్రభుత్వం వారికి వివిధ రాష్ట్రాలనుంచి చేరిన వార్తలనుబట్టి తెలిసింది. వారు ఈ లోటును పూడ్చివిస్తుపోయారు. ఇంత విపరీతమైన లోటును భర్తీ చెయ్యటానికి భారతప్రభుత్వంవారు శాయశక్తులా కృషిచేస్తున్నారు. మనకు ఆరులక్షల టన్నుల బియ్యమూ, 1½ లక్షలటన్నులగోధుమ 1½ లక్షల టన్నుల మైదా అవసరమని చెప్పారు" అని మద్రాసు ప్రభుత్వ ఆహారశాఖ ఉద్యోగి ఒకడు నేడుఢిల్లీలో సమావేశంనుంచి వచ్చిన అనంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

వారు ఇంకా ఇల్లా చెప్పారు:-

వివిధ రాష్ట్రాలనుంచి 60 మంది వరకు ఆహారశాఖ ఉద్యోగులు ఢిల్లీలో 23, 24 తేదీల్లో సమావేశమై ఈసాలు ఆహార పరిస్థితినిగూర్చి చర్చలుచేశారు. భారత ఆహారశాఖ ఉపమంత్రి మొసలికంటి తిరుమలరావుగారు అధ్యక్షత వహించారు. ఉత్తర ప్రదేశ్ పంజాబు మున్నగు మిగిలు రాష్ట్రాలు బియ్యం ఇవ్వలేమన్నాయి. ఒక్క ఒరిస్సా, హిమాచల్ ప్రదేశ్ తప్ప మిగులుధాన్యాలు లేవని మిగతా వారంతా చెప్పేశారు. సభలో ఆయా రాష్ట్రాల ప్రతినిధులు తమతమ రాష్ట్ర పరిస్థితులను వివరించారు. భారత ఆహారశాఖ ఉపమంత్రి వీలైనంతవరకు విదేశాలనుంచి, ముఖ్యంగా అమెరికా ఆస్ట్రేలియా, అర్జంటైనా మున్నగు దేశాలనుంచి దిగుమతులకు సన్నాహం చేస్తున్నామని అన్నారు.

గోం, నవంబర్ 26: పశ్చిమ యూరపు మీద రష్యా దాడిచేయకుండా నిరోధించటానికి అట్లాంటిక్ ఒప్పందానికి చెందిన 12 దేశాలు కనీసం ఎన్నెన్ని సేనలను సభయిచేయాలో అట్లాంటిక్ సర్వసైనాని జనరల్ ఐసెన్‌హోవర్ నేడు ఆ దేశాల పర్యవేక్షకులకు రహస్యంగా తెలియజేశారు.

ప్రపంచ నూనెవ్యాపారం అంతా హస్తగతం చేసుకోడానికి అమెరికా నూనెకంపెనీల ప్రయత్నం

న్యూయార్క్, నవంబర్ 25:— అమెరికాలో ఉన్న 22 నూనెకంపెనీలతో ప్రపంచంలోని ఇతర నూనెకంపెనీలను కలిపి బహ్మాండమయిన ఒక కంపెనీని ఏర్పరిచేటందుకు ప్రయత్నించవలసిందని ఆ 22 కంపెనీలూ కలిసి నేడు ప్రెసిడెంట్ ట్రూమన్‌కు ఒక బహిరంగలేఖను వ్రాసినవి. ఈ న్యూయార్క్ టైమ్స్ పత్రికలో ఒక పూర్తిపేజీ ప్రకటనగా నలువడ్డది.

ఈ ప్రపంచ కంపెనీ మూలధనం 2500 కోట్ల డాలర్లు ఉంటుంది. ఆదాయం ఏడాదికి 600 కోట్ల డాలర్లు. ఇటువంటి కంపెనీని ఏర్పాటుచేస్తే ఏ ప్రభుత్వమూ ఆదేశంలోఉన్న నూనెకంపెనీలను స్వాధీన పరచుకోనటానికి గానీ, కంపెనీల వ్యవహారాల్లో 'జోక్యం' కలిగించుకోనటానికి గానీ కోరుకోరనుకుంటా ఆ లేఖ స్పష్టంచేసింది. ఏ దేశాలో నూనెను ఆ కంపెనీ విస్తరిస్తే, ఆ దేశానికి అక్కడవచ్చిన నూనె లాభంలో 'ఎక్కువభాగం' ఉన్నబడుతుందనీ ఆ కంపెనీలు సూచించినవి.

పశ్చిమ నూనెగాదా విషయమై ఆ లేఖ ప్రస్తావిస్తూ, ఆంగ్లో ఇరానియన్ కంపెనీకి పూర్తి పరిహారం ఇచ్చి తమ 'భారీ' కంపెనీలో కలిపివేయకోవాలనీ, దానికి ప్రతిఫలంగా పశ్చిమకు ఏడాదికి 20 కోట్ల డాలర్లు లభిస్తవనీ ఈ కంపెనీలు ప్రతిపాదించినవి.

ఇటువంటి కంపెనీ ఏ ఏర్పాటు చేస్తే కమ్యూనిస్టు ప్రమాదమూ, నూడూ ప్రపంచ సంయుక్తసమాదమూ తొలగిపోయి, తక్కనపడ్డ దేశాల అభివృద్ధికి తోడ్పడుటం జరుగుతుందని ఆ అమెరికన్ కంపెనీలు చెప్పుతున్నవి.

బర్మాలో కరేన్లతో ప్రభుత్వ నేనలయుద్ధం

రంగూను, నవంబరు 26: బర్మాలో తిరుగుబాటుదారులవ కరేన్లు ఉపయోగపడుతుంటే రైల్వే సంస్థానాలు కాను లెట్వాదాను అనే ఊరిని ఆక్రమించి పట్టుకొన్నారు.

త్వరలోనే కామన్ వెల్తు ప్రధానుల సమావేశం

లండన్, నవంబర్ 26: త్వరలోనే కామన్‌వెల్తు ప్రధానుల సమావేశాన్ని ఏర్పాటుచేసే విషయమై కామన్‌వెల్తు ప్రధానులతో బ్రిటిష్ ప్రభుత్వ రామన్‌వెల్తు వ్యవహారాల మంత్రి లార్డ్ ఇస్మే సంప్రదింపులు జరుపుతున్నట్లు సమ్మరంగా తెలుస్తున్నది.

బ్రిటిష్ ప్రధాని చర్చిల్ ఆమెరికా నుంచి తిరిగివచ్చిన వెంటనే ఈ సమావేశం జరగవచ్చును.

ప్రధాని మొసాదిక్‌పట్ల పర్షియా పార్లమెంటు విశ్వాస ప్రకటన

తక్షణం ఎన్నికలు జరగకపోతే బ్రిటిష్ వారు కుట్రలు పన్నగలరని హెచ్చరిక

టెహరాన్, నవంబర్ 25: పర్షియన్ మజ్లీస్ (పార్లమెంటు దిగువసభ) ప్రధాని మొసాదిక్‌పట్ల నేడు సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించింది. శాసనసభలకు తక్షణం ఎన్నికలు జరుపుతానని, ఆలస్యం జరిగితే బ్రిటిష్‌వారు ప్రభుత్వంపై కుట్రలు పన్నవచ్చునని ఆయన ప్రకటించారు.

తాను అమెరికా, ఈజిప్టులకు వెళ్లి వచ్చిన విశేషాలను వివరిస్తూ ప్రధాని మొసాదిక్ 80 పేజీల నివేదిక నొకదానిని మజ్లీస్‌కి చదివి వినిపించారు.

డిసెంబర్ 18 వ తేదీకి ఎన్నికలను వాయిదా వేస్తూ మజ్లీస్ చేసిన నిర్ణయాన్ని మొదట సమర్థించిన కర్మీకర్ చెప్పగా, మొసాదిక్ పలని ఆయన ప్రకటించారు. ఎన్నికలు వాయిదా వేయటం బ్రిటిష్‌వారు ప్రభుత్వంమీద అసంతృప్తి గలదని హెచ్చరిస్తూ కుట్రలు పన్నగలరని హెచ్చరించారు. ఎన్నికలు వాయిదా వేయటం

పంచాంగం

కార్తిక బహు త్రయోదశి
నవంబరు 27 మంగళవారం
సూర్యోదయం గం 13-17 నిముషాలు
సూర్యాస్తమయం గం 10-20 ల 11-47 క.
బహు చతుర్దశి నవంబరు 28 బుధవారం
బహు చతుర్దశి గం 9-36 నిముషాలు 3-8
సూర్యోదయం గం 6-43 ల 9 క.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన నరవరు,
యుపకృతము తన మనంబున కగుదా
నొరులు సుపకారమునకు నెంచిన నరవరుల
నరమదర్మపథములు కెంచన్. (మహాభారతము)

ఖర సంవత్సరం కార్తిక బహుళ త్రయోదశి
మంగళ వారం

ఎన్నికలు - కాంగ్రెస్

ఇప్పుడు మన దేశంలో రేపు జరుగనున్న ఎన్నికలలో ఎన్నో పార్టీలు పోటీ చేస్తున్నాయి. అనేకమంది స్వతంత్రులు, ఏ పార్టీలతోనూ నిమిత్తం లేని వాళ్లుగూడా పోటీకి నిలబడుతున్నారు. అందరికీ గెలవాలని వుండటంలో అనవాజం ఏమీ లేదు. అయితే దేశప్రజలు అధిక సంఖ్యాకులు వేసుకోవలసిన ప్రశ్న ఒక్కటే? ఇందులో ఏపార్టీ నెగ్గడంవల్ల దేశం ముందుకు పోతుంది? ఏ పార్టీ నెగ్గడం వల్ల దేశం శాంతిభద్రతలు కిల్లి, స్థిరంగా, దృఢంగా వుంటుంది? ఈ ప్రశ్నలకు సమాధానం ఏమిటో ప్రజలు తేల్చుకోలేనినాడు ఎన్నికలు జరిగినూడా వృథాయే అవుతుంది. అందువల్ల దేశం భవిష్యత్తు అంతా ప్రజలు తమ అభిమతం స్పష్టంగా అవగాహన చేసుకొని తమ ఓటును వినియోగించడం మీద ఆధారపడివుంది.

అయితే కొన్ని రాజకీయ పక్షాలు ఈ యెన్నికలను వట్టి నినాదాలమాత్రం చేత గెలువవచ్చునని చూస్తున్నాయి. ఈ విషయాన్ని కాంగ్రెసు అధ్యక్షులు నెహ్రూ కొచ్చిన్-తిరువాన్‌కూరు పర్యటనలో వివరిస్తూ "కొన్ని పార్టీల వారు కొంతమంది వ్యక్తులు వట్టి నినాదాలుచేసి, బిగ్గరగా అరిచినంత మాత్రంచేత ఎన్నికలలో గెలవగలమనుకుంటున్నారు. ఇందువల్ల దేశం ఎదుర్కొనవలసిన ముఖ్యమైన సమస్యలు ఏమిటో ప్రజలకు అర్థం కాకుండా పోతున్నవి. ఎన్నికలు గెలవడానికి అయిన ఉపాయాలు, పద్ధతులు పనికిమాలినవైనై అయి వుండాలని నేను భావిస్తున్నాను" అన్నాడు. ప్రజలు, ఎన్నికల్లో పాల్గొంటున్న పార్టీలు గూడా ముఖ్యంగా గమనించవలసిన విషయం ఇది.

ఈ ఎన్నికలలో పాల్గొనదలస్తున్న ఇతరపార్టీలు అనుసరిస్తున్న మరో ఉపాయం కాంగ్రెసును, కాంగ్రెసుప్రభుత్వాలను వూరికే అడిపోయడం. ఇందులో మతప్రధానసంఘాలు, కమ్యూనిస్టుపార్టీ అగ్రతాంబూలం పుచ్చుకుంటున్నాయి. నాల్గుసంవత్సరాలుగా దేశాన్ని పాలించిన కాంగ్రెసు నిజంగా ప్రజలకు హితమైనదయిన పనులు ఏమి చేయకనే పోయినట్లయితే, ఈ రాజకీయ పక్షాలు ఈవిధంగా గందరగోళపడటం, ఈ విధంగా పరస్పర దూషణ భూషణలకు దిగడం అంటూజరగనే జరిగేదికాదు. ఇక్కడ ఇదంతా ఎందుకంటే, కాంగ్రెసు ఏమి సాధించింది? దానిని ప్రజలు మననం చేసుకోకుండా చేయ[illegible] ప్రయత్నం [illegible] దానికే జరుగుతున్నది అని భావించడానికి తప్పడం లేదు.

కాంగ్రెసు ప్రభుత్వాలు పౌరహక్కులను భంగపరుస్తున్నట్లు మరోవాదం వినిపిస్తున్నది. ఈ విన్నించడంలో అతి విచిత్రంగా కన్పించేదేమంటే, కమ్యూనిస్టులు ఈ హక్కులనుగూర్చి ఎక్కువగా నూట్లాడటం. అధికారంలోకి వస్తే, ప్రతిపక్షాలను బ్రతికనీయని, తలఎత్తనీయని, ఈప్రబుద్ధులు, ఈ హక్కులను సాధించడంకోసమే తాము పుట్టినట్లు వాచా దోషానికి పాల్పడుతూ వుండటం ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. "ఇండియాలో పౌరహక్కులను ఏ దేశంలోని పౌరహక్కులతో నన్నా పోల్చిచూడండి; ఇక్కడ అవి రక్షింపబడుతున్నట్లుగా, మరే దేశంలోనూ రక్షింపబడటం లేదు" అని నెహ్రూ అన్నారు. అందులో అబద్ధం ఏమి లేదు. హత్యలు, దొంగతనాలు, బందిపోట్లు మొదలైన అనాగరికమైన పద్ధతులకు ఒడిగట్టినవారికి తప్ప అందరికీ ఈ దేశంలో ఏ స్వాతంత్ర్యాన్ని ఎడితే, ఆ స్వాతంత్ర్యాన్ని అనుభవించే హక్కు వుంది. ప్రభుత్వాన్ని, ప్రభుత్వపు చర్యలను, విధానాలను ఇష్టంవచ్చినట్లు విమర్శించే హక్కువుంది. అవసరమనుకుంటే ప్రభుత్వాన్ని ఎన్నికల ద్వారా మార్చుకొనే హక్కు వుంది. కమ్యూనిస్టు రాజ్యాలలో, పిపుల్సు డెమాక్రసీలలో ఇది సాధ్యమా? సాధ్యం కాదు కాబట్టే, ఇండియాలో, కాంగ్రెసు ప్రభుత్వాలు ప్రజాస్వామ్యం వక్రమార్గాల్లో పడకుండా, సంరక్షించాయని చెప్పుకోవడం కల్గుతున్నది.

[illegible] కాంగ్రెసు అధికారంలోకి వచ్చినప్పుడు, అది నియంతృత్వాన్ని ఈ దేశంలో నెలకొల్పదలచుకుంటే కాదనగలవా లెవ్వరు లేరు. అయినా కాంగ్రెసు అట్టి పనికి పాల్పడలేదు. పైగా దేశప్రజల అభిమతం ఏమిటో తెలుసుకోడానికి, వయోజన ఓటింగుపద్ధతిని ఎన్నికలు జరుపుతున్నది. రష్యాలో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చిన కొంతమంది వ్యక్తులు వట్టి నినాదాలుచేసి, బిగ్గరగా అరిచినంత మాత్రంచేత ఎన్నికలలో గెలవగలమనుకుంటున్నారు. ఇందువల్ల దేశం ఎదుర్కొనవలసిన ముఖ్యమైన సమస్యలు ఏమిటో ప్రజలకు అర్థం కాకుండా పోతున్నవి. ఎన్నికలు గెలవడానికి అయిన ఉపాయాలు, పద్ధతులు పనికిమాలినవైనై అయి వుండాలని నేను భావిస్తున్నాను" అన్నాడు. ప్రజలు, ఎన్నికల్లో పాల్గొంటున్న పార్టీలు గూడా ముఖ్యంగా గమనించవలసిన విషయం ఇది.

ఈ ఎన్నికలలో పాల్గొనదలస్తున్న ఇతరపార్టీలు అనుసరిస్తున్న మరో ఉపాయం కాంగ్రెసును, కాంగ్రెసుప్రభుత్వాలను వూరికే అడిపోయడం. ఇందులో మతప్రధానసంఘాలు, కమ్యూనిస్టుపార్టీ అగ్రతాంబూలం పుచ్చుకుంటున్నాయి. నాల్గుసంవత్సరాలుగా దేశాన్ని పాలించిన కాంగ్రెసు నిజంగా ప్రజలకు హితమైనదయిన పనులు ఏమి చేయకనే పోయినట్లయితే, ఈ రాజకీయ పక్షాలు ఈవిధంగా గందరగోళపడటం, ఈ విధంగా పరస్పర దూషణ భూషణలకు దిగడం అంటూజరగనే జరిగేదికాదు. ఇక్కడ ఇదంతా ఎందుకంటే, కాంగ్రెసు ఏమి సాధించింది? దానిని ప్రజలు మననం చేసుకోకుండా చేయ[illegible] ప్రయత్నం [illegible] వరకు [illegible]

బాధ్యత కాంగ్రెసు నాయకులు అందరిమీదా వుంది. ఎందుచేత నంటే ఈ లక్ష్యాన్ని, సాధించగల శక్తి సామర్థ్యాలు ఒక్క కాంగ్రెసుకు తప్ప మరే ఇతర రాజకీయపక్షానికి గాని వున్నట్లు తోచదు అందువల్ల నెహ్రూ మద్రాసు రాష్ట్రంలో సర్యటించ వూనుకోవడం ముదావహం. ఆయన మద్రాసు నగరానికి వచ్చిన ఈ సందర్భంలో ఆయనకు మేము హృదయపూర్వకంగా స్వాగతం ఇస్తున్నాము కాంగ్రెసు లక్ష్యాలనుగూర్చి ఎవరికిన్నా, ఇంకా, ఎట్టి అనుమానాలన్నా వుంటే, వాటిని పారద్రోలి, కాంగ్రెసు విజయానికి మార్గాన్నికల్పించి, దేశంలో ప్రజాస్వామ్య ధర్మం సురక్షితంగా వుండేటట్లు, ప్రజలు ఆ ధర్మం పట్టిన గొడుగునీడల్లో సర్వత్రా ముఖాభివృద్ధిని పొందగల మార్గాలు ఏర్పడేటట్లు చూడగలరని ఆశిస్తున్నాం.

ఈజిప్టు, బ్రిటన్ మధ్య యుద్ధం అసంభవం

అమెరికాలోని రాయబారి ప్రకటన

వాషింగ్టన్, నవంబరు 26: "ఈజిప్టు బ్రిటన్‌ల మధ్య యుద్ధం సంభవించే అవకాశమేమీ లేదు. బ్రిటన్‌లో యుద్ధం చేయడానికి ఈజిప్టు సన్నద్ధంగాలే"దని ఇక్కడి ఈజిప్షియన్ రాయబారి మహమ్మద్ కామిల్‌లే అబ్బులు రహీమ్ గత రాత్రి చెప్పారు. ఈజిప్టు సహకారం లేకుండా సూయజ్ కాలవ ప్రాంతాన్ని రక్షించడం కూడా సాధ్యం కాదని ఆయన అన్నారు.

ఈజిప్షియన్ పోలీసుల కుటుంబాలకు నష్టపరిహారం

కెయిరో, నవంబరు 26: క్రిందటి వారం ఇస్మాయిలియాలో జరిగిన సంఘర్షణలలో మృతిచెందిన ఈజిప్షియన్ పోలీసుల కుటుంబాలకు, గాయపడిన వారికి నష్టపరిహారంగా 8,000 పౌండ్లు ఇవ్వబడుతుందని ఈజిప్టు ప్రభుత్వం ప్రకటించినది. ఆయా కుటుంబాలలోని పిల్లలకు చదువు చెప్పించే బాధ్యత కూడా ప్రభుత్వమే వహిస్తుంది.

రాయల్ విమానబల కార్యాలయంపై బాంబు ప్రయోగం

ఇస్మాయిలియా, నవంబరు 25: ఇక్కడ రాయల్ విమానబల ప్రధాన కార్యాలయానికి చెందిన ఒకభవనంపై నేటిరాత్రి దుండగీళ్లు ఒకటి బాంబు విసిరినప్పుడు వింగ్ కమాండర్ జాన్ బార్కర్ కొద్దిలో తప్పించుకొన్నాడు. బాంబు పడినవెంటనే వింగ్ కమాండర్ రక్షకుడు ఆ దుండగీళ్లపైకి తుపాకి పేల్చాడు. కాని వాడు తప్పించుకొని పైకిలుమీద పారిపోయాడు. రాయల్ విమానబల కార్యాలయాన్ని మూసి వేస్తుండగా యీ బాంబు విసరబడింది. నేడు పట్టణంనుండి బ్రిటీషు సైన్యాధికార్లు, కుటుంబాలు ఖాళీ చేసి వెళ్లిపోయినవి. నేటిరాత్రి ఇస్మాయిలియా పట్టణాన్ని ఈజిప్టు పోలీసులు పూర్తిగా తమ కంట్రోలుకిందకు తీసుకొన్నారు.

ఇస్మాయిలియాకు ఘయిద్‌కు మధ్య గత రాత్రి ఒక బ్రిటిషు సాయుధశకటంపై కాల్పులు జరుపబడినవి. సాయుధ శకటంలో నున్నవారు మరతుపాకులతో కాల్పులు జరిపారు. సూయజు కాలువ ప్రాంతంలో గతరాత్రి అనేకచోట్ల కాల్పుల సంఘటనలు జరిగినవి, ఒక సోడాబుడ్డి ఒక బ్రిటిషు సైన్యాధికారిపై కాల్పులు జరుపబడినవి. అయితే అతనికేమీ దెబ్బలు తగలలేదు.

నీళ్లేసావద్ద బ్రిటిషు సైన్యాలకు మంచినీరు సప్లయిచేసే యంత్రం పేలుడు పదార్థాలతో పేల్చివేయబడింది. ఈజిప్షియన్ శతఘ్నిదళాలు [illegible] కాల్పులు జరిపినవి.

రష్యాలో తీవ్ర అధిక్షేపణ

(1-వ పేజి తరువాయి)

వ్యక్తిపూజ ధోరణినే మరింత వ్యక్తం చేస్తుంది. మధ్య ప్రాచ్య రాజ్యాల రక్షణతంత్రాన్ని సర్వస్వతంత్రతాధికారమును కాపాడవలసి యున్నది. ఈ మధ్యప్రాచ్య రాజ్యాలవారు, యితర దేశాలవలెనే తమ కిష్టమైన జాతీయ వ్యవహారవిధానమును అనుసరించుటకు స్వతంత్రులై యుండుటకు సంబంధించిన హక్కులకలిగియున్నారు. ఆయా విషయం అంగీకరించితీరాలి. మధ్యప్రాచ్యాని ఇంతటికీ ఏకైక సైనికాధికార పీఠమును వ్యగ్రచర్యలకుపిలుగు, రష్యా పరిహద్దులసమీపంలోని ప్రాంతాలలో చేయటం రష్యా సహించజాలదు. ఇదంతటి వ్యవహారాధోరణిని అనుసరించి పెంబల్ల ఎరిగినిమించే పరిస్థితికి అతి త్వరలో ప్రభుత్వమే రష్యాకు జవాబుదారీ వహించవలసివస్తుంది.

మౌంట్‌బాటన్ దౌత్యం .... (1-వ పేజి తరువాయి)

అలెన్ కాంబెల్ జాన్సన్

గాంధీజీ హత్యజరిగినప్పటికీ పరిస్థితి: బర్మా భవనంపై శోకఛాయ

ప్రజా వాహనాల రద్దుపై

గవర్నమెంటు భవనం, న్యూఢిల్లీ, 30, జనవరి, 1948 శుక్రవారం:

పరిస్థితి ఎంతో ఉద్రిక్తంగా వున్నదంటే అజాగ్రత్తగా నోరుజారిన ఒక్క మాటచాలు, ఒక్క పుకారుచాలు కొంపలు అంటుకుపోతాయి; దావానలం అంటుకుంటున్నట్లు దేశంఅంతా అంటుకు పోతుంది. మేము బిర్లా భవనం చేరామో లేదో, అప్పుడే ఒక ప్రబుద్ధుడు "గాంధీని చంపింది ముస్లిం" అంటూ మౌంట్ బాటన్ చెవిలో వూదాడు. అప్పటికి అచంపింది ఎవరో, అతని మతం ఏమిటో నిజంగా మాకు తెలియదు. ఆచంపింది నిజంగా ముస్లిమే అయితే, పరిస్థితి అందరి చేతులను దాటి పోతుంది. దేశంలో అంతర్యుద్ధం ఎట్లాగూ తప్పదు. అయినా, మౌంట్ బాటన్ హఠాత్ స్ఫూర్తితో "ఆగి చూడుండా! నీకింక తెలియదా ఏమిటి? గాంధీని చంపింది హిందువు" అని వేసారు.

ఆ తర్వాత వి. పి. మీనన్ గాంధీని ఎవరు చంపింది మాకెవిని వేసాడు. ఆమాంతకుడు ఒకమహారాష్ట్రుడు, గాంధీకి అతి సమీపంలోవుండి మూడుసార్లు నమస్కరించి కాల్చాడు. ఆతర్వాత నేను డాక్టరుతో గూడా మాట్లాడాను. ఆయన నిజంగా తల్లక్రిందులైపోయివున్నాడు. బిర్లా భవనంలో తగినమందులు లేనిపాపం ఆయన వాపోయాడు. అయినా గాంధీస్థితి మందులకు మాకులకు లొంగే స్థితిని దాటిపోయింది. ఆసంగతి ఆ డాక్టరుగూడా అమోదించాడు. ఆఖరి సారిగా కళ్లు మూసేయండు మహాత్ముడు మూడుసుటకల నీళ్లు మాత్రం త్రాగాడు. అంతే! ఆ తర్వాత మనత కమ్మింది. ఇక అవగత, మగత, ప్రాణంపోయింది.

గాంధీ అంత్యక్రియలు మరో 24 గంటలు ఆగి ప్రారంభిస్తే బాగుంటుందని మౌంట్ బాటన్ అన్నారు. ఏర్పాట్లన్నీ సుబ్బరంగా పూర్తికావాలంటే అంత వ్యవధివుండాలి. అయితే, రేపు దహనసంస్కారాదికాలు తప్పకుండా జరిగిపోవాలి. ఇక ఆరోజున ఢిల్లీ పౌరులకు తెరిపిఅంటూ వుండదు. గాంధీ దహనసంస్కారికమైన మహాప్రయత్నాన్నంతా రక్షణశాఖమీద వుంచవలసి వస్తుందని మౌంట్ బాటన్ సూచించారు. ఢిల్లీలో వున్న సైన్యాన్నంతనూ అప్రమత్తంగా వుంచవలసిన అవసరాన్ని గూర్చి గూడా ఆయన ఒక హెచ్చరిక చేసారు. తన అంగరక్షకదళాన్ని, ప్రభుత్వ భవనరక్షకులైన గూర్ఖాలను ప్రాంతీయ సేనానిపరం గూడా చేసారు.

ఇంతకుపూర్వం గాంధీ దహనసంస్కారాదికాలు ఎట్లాజరగాలి అన్న విషయాన్ని గూర్చి కొంతచర్చ జరిగింది. తాను గనుక చచ్చిపోవటం జరిగితే ఏమిచేయవలసింది గాంధీ కొంతకాలం క్రిందట నే తన కార్యదర్శి ప్యారీలాల్‌కు, కొంతమంది సన్నిహితులకు చెప్పివుండటం జరిగింది. తన భౌతిక దేహాన్ని నిలిపివుంచడం గాని, తైలసంస్కారాదికాలచేత రక్షించి వుంచడం గాని ఆయనకు ఎంతమాత్రం ఇష్టం లేదు. హిందూమతాచారాలను అనుసరించి తన దేహానికి దహనసంస్కారం జరగాలని, ఆ జరగడం గూడా వంటనే జరిగి పోవాలని ఆయన బ్రతికి వుండగా తన అనుయాయులతో చెప్పిగూడా వున్నారు. ఆ పని పోయిన అనంతరం తన దేహానికి సంబంధించిన అవశేషాలేమన్నా వుంటే, వాటికి పెద్ద పూజలు, పునిస్కారాలు జరగడం గాంధీకి సుతరామూ ఇష్టం లేదు.

ఎర్రకోట [illegible] దుఃఖమే

[illegible] గడుస్తున్నకొద్దీ బయట జనం ఎక్కువమంది [illegible] పోతున్నారు. ఆవరణలో కొంతమంది కూలబడిపోయి వున్నారు. మరికొంతమంది వ్యవహారం అంతా స్వయంగా శ్రీ మున్షీలాగా నెత్తిమీద వేసుకొన్నవి, ఆ పని ఈ పని చూస్తున్నారు. బయటజనం ఎప్పటికప్పుడు పెరిగిపోతూ, గాంధీజీ శౌతిక దేహాన్ని దర్శించాలన్న తహతహను నల్లన్ని దర్శిస్తున్నారు. ఏర్పాటు చూచినా జనం ఉస్తున్నా, [illegible] తైలలు చేసుకొని, దేహాన్నలతో బిర్లా భవనాన్ని చిల్లులు పొడుచుకొనేటంత అత్రంతో వున్నారు. ఇక కిటికీలు వారికి లెక్కే లేదు. వాటి ఆయుః ప్రమాణం తీరిపోయి కన్పిస్తున్నది.

ఈ ఉపద్రవాన్ని గూర్చి నేను నెహ్రూను హెచ్చరించాను. ఆయన శోకభరితుడై క్రుంగిపోయి వున్నా అత్యవసరమన్నాక లోల్పోయినట్లుమాత్రం లేదు" అ ఏర్పాట్లన్నీ జరుగుతున్నాయని నాతో ఎంతో తాపీగా, లోపలదుఃఖాన్ని లోపలనే అణుచుకుంటూ అన్నాడు. గాంధీ దేహాన్ని బయట వరండాలో జనానికి కన్పించే ఒక బల్లమీద వుంచుతారు. రాత్రి అంతా జనం దర్శనం నిరభ్యంతరంగా చేసుకోవచ్చు. ఈ విధంగా నెహ్రూతో మాట్లాడుతూనే వున్నారు. బయటజనం గందరగోళం ఎక్కువైంది. నెహ్రూ అరక్షితంగా ఆ జనంలో జొరబడి వారికి ఏవో ఉపశమన డిస్తున్నది. మహాత్ముని భౌతిక దేహాన్ని వ్యక్తిగత నాటకపు చేర్పడానికి గాను ఒక శకటాన్ని సమకూర్చారు. శవవాహితగా అనుకూలించి, కాంగ్రెస పతాకాలతో దాన్ని కప్పారు. పూలు పుష్కలంగా ఏర్పాటు చేశారు. శకటాన్నిలాగుతున్నవారు, గవర్నర్ జనరల్ అంగరక్షకదళం శకట రక్షక దళంగా మారింది. సామాన్య ప్రజలతో పాటు మంత్రులు సేనానులు గూడా శకటానికి చేరువలో నిలబడి వుండాలన్న తాపత్రయాన్ని వెలార్చారు; ప్రజలతో పాటే పడ్డారు. అంతకన్నా గాంధీతోటేదీ ఏమీ వుండబోదు? ప్రజలని అధికారులని తారతమ్యం లేని ఒక మహాసన్నివేశం అప్పట ప్రదర్శితమై పోతున్నది. నాల్లక్షల కాంగ్రెస సభ్యులు, గాంధీ శాగిం చిన అన్నీ అరిచేసి యుద్ధాల్లోను పైనికులు, వేలుగా, లక్షలుగా వచ్చారు. గాంధీ భౌతిక దేహాన్ని, అంతిమకపు బాల్కనీలో వుంచిన దాన్ని, తీసుకువచ్చి, శవవాహిక మీదకు చేర్చారు.

గాంధీముఖంలో ఎల్లప్పుడూ నిర్వికార శాంత్యుజ్జ్వల ఓజో ముద్రను వహించి వుండేది. ఆ ముద్ర ఇప్పుడు కూడా అట్లాగే వుంది. తలకు దిండుగా పూలుపూర్చారు. చుట్టూ కొడుకులు, మనమరాళ్ళు కూర్చున్నారు. ఆ పసిపిల్లలు ఇంకా ఏమీపుమానలేదు. దుఃఖం పొంగి వెక్కి వెక్కి గా వస్తున్నది. గాంధీతల నెమ్మదిగా తిట్టుతూ, వెక్కుతూ, వారు కూర్చున్నారు. పటేల్‌లో నైతిక స్థయిర్యం దా అనిపించింది: కదలిక పిడి, మొదలిక వదిలి, అట్లాగా ఆ ప్రక్కన కూర్చున్నవాడు కూర్చున్నట్లేవుండిపోయాడు. ముఖంవివర్ణమై వుంది. కవళికలు పొలివున్నాయి. ఏదో దూరపు చూపుగా, కళ్లు అప్పగించి చూస్తూ కూర్చున్నాడు. చుట్టూ అల్లకల్లోలం తాండవించి పోతున్నది. నెహ్రూ, మౌంట్ బాటన్ దాన్ని అదుపులో వుంచాలని పతమతి మైపోతున్నారు. బండీ పాగడానికి దారి యిచ్చేటట్లుగా గూడా ప్రజలేరు. దారి చెయ్యడానికి పిరిదారు క్రింద పడుతున్నారు. పటేల్ మాత్రం నైతిక స్థయిర్యంతట్లు, నిస్తబ్దుడై అట్లాగే కూర్చుండిపోయాడు.

రాత్రి నెహ్రూ, పటేల్ ఇద్దరు ఇచ్చిన ఉపన్యాసాలు, హృదయాలను ద్రవింపచేసేవిగా వున్నాయి. వీటిని తయారుచేసుకోవాలన్న ప్రయత్నం లేకపోవడంవల్ల వాటికి అబలం చిక్కిందనిపించింది. పటేల్‌కు ఇది వ్యక్తిగతంగా కల్గించిన దుఃఖంతోపాటు నైతికతనే ఒక మహాతాడికంగా గూడా పరిణమించింది. హోం మంత్రి అంతరంగికమైన శాంతి భద్రతలను కాపాడవలసిన భారం అంతా ఆయనమీద వుండి, గాంధీ ప్రాణాన్ని రక్షించవలసిన భారం ఆయన పాలపడింది. అధికారికంగా మహాత్ముని ప్రాణాలు అపాయానికి గురికాకుండా చూడవలసిన బాధ్యత అంతా పటేల్ ది. పదిరోజులక్రిందట బాంబు సంఘటన జరిగినప్పుడు, పోలీసు రక్షణ ఇస్తామయ్యా అంటే గాంధీవద్దంటే, వద్దన్నమాటలో అబద్ధం ఏమీ లేదు. అయితే, ఈ బాధాబాధ్యతే పటేల్‌ది. ఇప్పుడు ఈ మాత్యిజరగడం, ఒక కుట్రకు సంబంధించిన తుది పెందర్లని చూపడానికి తగినంత సాక్ష్యం లభ్యమైవుంది. ఇక ఈ పదిరోజుల్లోను ఈ కుట్రఅంతు ఏమిటో పోలీసులు తేల్చలేక పోవడంవల్లనే మాత్రికుని చేతి పిస్తోలు ఈవిధంగా మహాత్ముని ప్రాణహరణ హేతువుగా పరిణమించిందన్న సంగతి నికాదనేవీలుమాత్రం లేకుండా పోయింది. అదీకాక గాంధీతో, ఈ ప్రాణాలు పోకముందు మాట్లాడినవాడు గూడా పటేలే. ఆయనతో మాట్లాడుతూ ఆలస్యం అయిన తొందరలో గాంధీ ప్రార్థనా సమావేశానికి వస్తూవున్నప్పుడే హంతకునుగా గాంధీని బలికొన్నాడు. అందువల్ల పటేల్ మనస్సు మహా యాతనాప్రపంచంలో ఇగుక్కపోయింది. 72 ఏండ్ల ఈ వయస్సులోగూడా శరీరం పొందికా కార్యాన్ని చూడాలెక్కచేయకుండా ఆయన స్మశానంనా కా గాంధీ భౌతిక దేహాన్ని అనుసరించి వుండాలని నిశ్చయించుకొని, ఆ మహాపరీక్షకు తన దేహాన్ని అప్పగించి వూరుకున్నారు.

దహన సంస్కారానికి విద్యుదగ్నిగుండం

బొంబాయి కార్పొరేషను ఏర్పాటు

బొంబాయి, నవంబరు 28: బొంబాయిలో కట్టెల సప్లయి తక్కువగా ఉండడంవల్ల సంప్రదాయవాడి పద్ధతానంలో శవదహనంకోసం విద్యుచ్ఛక్తి అగ్నిగుండములను రెండింటిని నిర్మింపజేయడానికి బొంబాయి కార్పొరేషను సంకల్పించింది. ఈ రెండు శవదహన విద్యుద్గుండములకు రూ 2,36,700 ఖర్చు అవుతుంది. వాటిని డేన్మార్కు దేశంనుంచి తెప్పిస్తున్నారు. భారతి దేశంలో యిలువంటి శవదహన పద్ధతులు నేర్పాటు చేయటకిది మొదటి ప్రయత్నం.

నెహ్రూ ప్రకటన

(1-వ పేజీతరువాయి)

లు కల్పించి, ఎన్నికల పోటీ [illegible] కొంటారు ప్రజలందరూ [illegible] కాంగ్రెసు అభిమతం కాదు. మా ప్రణాళికను, కార్యక్రమాన్ని ప్రజలు సమర్థించి, ప్రజలతో సంప్రదించి [illegible] మీ మా లక్ష్యం. ఈ ప్రణాళికలను అమలుజరిపేటం కాంగ్రెసుకు జీవన్మరణం ఉంటుంది. పోటీపడి గలుపొందడమే మాకు వాంఛనీయం. అందువల్ల నన్ను డాక్టర్ మత్తాయ్ నామినేషన్ విరమించుకోవడం మాకు బహుసంతోషకరంగా ఉన్నది. ఒక రకమైన విధానానికి, కార్యక్రమానికి అంకితమై ఉన్న కారణంచేత వాటితో బిభేదించేవారితో కాంగ్రెసు పోటీ చేయడం ప్రజాస్వామ్యపద్ధతులకు విఘాతకరమైనకృత్యం. ఈ కారణంచేతనే జయప్రకాశ్ నారాయణ్‌వంటి రాజకీయ నాయకులతో వ్యక్తిగతంగా ఉంటే సంబంధాలు ఎట్టివైనా, వారు విభిన్న రాజకీయపక్షాలకు, దృక్పథాలకు చెందినవారు కావడంచేత వారిని ప్రతిఘటించకతప్పదు. డాక్టర్ మత్తాయ్‌వంటి వ్యక్తులు దేశానికి అవసరం. కాని వారందరు వివిధ మార్గాలు అనుసరిస్తున్న కారణంచేత వారివల్ల ప్రయోజన మేమీ లేదు.

"రాజకీయ స్వాతంత్ర్యం పరిపూర్తిచేయడం జరిగినది. అయినా మనం పరిష్కరించుకోవలసిన సమస్యలు ఎన్నో ఉన్నవి. తిత్కూ దళితులన్నీ గడపడానికి ప్రజలందరు కష్టపడి పనిచేయవలసివున్నది. మనక్కపి. ద్వారానే దారిద్ర్యం, ఆహారకొరతివంటి సమస్యలను పరిష్కరించుకోవాలి. దీనికి ఇతర దేశాలపై ఆధారపడడంవల్ల లాభ మేమీ లేదు. ప్రజలలో ఐకమత్యము, దేశంలో స్థిరత్వములేని దే ఏ వాదం కాని మనలను ఉద్ధరించలేదు.

"మనదేశంలో అయినా, విదేశాలతో సంబంధాలలో అయినా మనవిధానాన్ని మనమే స్వతంత్రంగా నిర్ధరించుకోవాలి. ఇతరదేశాలపట్ల, ఇతర వాదాలపట్ల గౌరవం చూపుతూ, మన జీవితవిధానాన్ని మనమే నిర్ణయించుకొనడం అవసరం. కాంగ్రెసు దేశానికి స్వతంత్రం ఇచ్చింది. కాని అంతితోటే కాంగ్రెసు ప్రయోజనం సమాప్తం కాలేదు. ప్రజలను ఆర్థికంగా అభివృద్ధిపరచి, పోలీసిస్టు వ్యవస్థ నెలకొల్పే బాధ్యత ఇంకా కాంగ్రెసుపై ఉన్నది. ఈ లక్ష్యానికి అనుగుణంగా వర్గరహిత సహకార ప్రజాస్వామిక వ్యవస్థ నెలకొల్పడానికి కృషి చేసే నిమిత్తమే నేను తిరిగి కాంగ్రెసు అధ్యక్షత్వం స్వీకరించాను. ఈ లక్ష్యం ఎప్పుడు సాధించగలిగేదీ నేను చెప్పలేను. ఈ లక్ష్యసాధన 35 కోట్లమంది భారతీయుల కృషిపై ఆధారపడి ఉన్నది. ఈ కృషికి ఈ లక్ష్యసాధనకు ఇతర పక్షాలు తోడ్పడలేదు. ఇంతటిబలం కాంగ్రెసుకు మాత్రమే ఉన్నది. ఎన్నికలు ముగిసినవెంటనే కాంగ్రెసును సంస్కరించివుపన్నిర్మించడానికి కృషి చేయగలదు.

"మీరు కోరుకునే పక్షంలో సోషలిస్టునే బలపరచవచ్చు. కాని, ఉన్నదానిని పోగొట్టుకొనవద్దని నా హెచ్చరిక. లక్ష్యం మంచిదైనా, అనుసరించే మార్గం సరిఅయినది కాకపోతే మన ప్రయత్నాలు విఫలమై మన పరిస్థితి మరింత శోచనీయంగా పరిణమిస్తుంది. ఈ నాడు అత్యంత ప్రధానమైన విషయాలు ఐకమత్యము, స్థిరత్వము, సహకారము ప్రజల ఐకమత్యాన్ని భగ్నపరచడానికి ప్రయత్నించే మతిశిక్షులు, జమీందారీ వర్గాలు దేశానికి అపాయకరమైనవి."

అలెప్పీలో ప్రసంగం

అలెప్పీ, నవంబరు 25: నేటిఉదయం ఇక్కడ జరిగిన బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తూ, "ఐకమత్యము, స్థిరత్వము కొనసాగడమే ప్రస్తుతం అత్యంతావశ్యక"మని పండిత నెహ్రూ చెప్పారు.

దాదాపు 80 నిమిషాలసేపు చేసిన ప్రసంగంలో ఆయన ఇంకా ఇలా చెప్పారు: "మన సమస్యలు పరిష్కరించుకొనడానికి మనం కష్టపడి కృషి చేయాలి. కేవలం నినాదాలు చేయడంవల్ల ప్రయోజన మేమీ లేదు. తిరుమారు కొచ్చిన్ సమాఖ్యలో పౌరస్వాతంత్ర్యాలపై చర్చించే నిమిత్తం తమ ప్రతినిధివర్గాన్ని కలుసుకొనమని అభ్యర్థిస్తూ సమాఖ్య కమ్యూనిస్టుపార్టీ నాకు ఒక తంతివార్తా పంపింది. ఇతర దేశాలలో లేనంతి ఎక్కువ స్వాతంత్ర్యం మనదేశంలో ఉన్నది. వారి స్వాతంత్ర్యం పేరిట రాజకీయసమాలు విద్రోహచర్యలకు పూనుకున్నటయితే ఏ ప్రభుత్వాలు సహించవలేదు. తేలంగాణాలో అటి చర్యలు జరిగినవి. ఇండియా కమ్యూనిస్టుపార్టీని ప్రభుత్వం బహిష్కరించలేదు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలు కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నది."

'భారతదేశ ప్రజల ఐకమత్యం'

ఎర్నాకులమ్, నవంబరు 25: కొచిన్ సమాఖ్యలోని దక్షిణ జిల్లాలలో పర్యటించడానికి ఇక్కడి నుండి బయలుదేరేముందు భారతి ప్రధాని పండిత నెహ్రూ నేటి ఉదయం ముట్టన్ చెరిలో జరిగిన బహిరంగ సమావేశంలో ప్రసంగించారు.

తన ప్రసంగంలో పండిత నెహ్రూ ప్రజలను ఇలా ఉద్బోధించారు: "ప్రాంతాలకి చెందిన ప్రజలైనా తాము భారతి పౌరులమనే భావించాలి. మన దేశం అభివృద్ధి పొందితే, ప్రజలందరు అభివృద్ధి చెందుతారు. దేశమే అభివృద్ధి పొందితే మనకు [illegible] ఎక్కడ [illegible] ఉండగలం. [illegible] ఆదేశి [illegible] పనిచేయడానికి ప్రయత్నించాలి. [illegible] ప్రజలకు సేవ చేయడం [illegible] కర్తవ్యం.

"మన దేశంలో ఎన్నో మతాలకు చెందిన వారున్నారు. కనుకనే మత ప్రసక్తి లేని రాజ్యాంగం నెలకొల్పడమైనది. ప్రజలలో సమైక్యత లేకపోతే అభివృద్ధి చెందడం సాధ్యం కాదు. ఏ వాదం మనకున్న పక్షాన అపాయం. ఆ అపాయం నుండి దేశాన్ని రక్షించి ప్రజలను ఐక్యం చేయగలిగినది కాంగ్రెసు ఒక్కటే."

తిరువనంతపురం జిల్లాలో పర్యటన సందర్భంలో వివిధ ప్రదేశాలలో దాదాపు 20,000 రూపాయలు విరాళంగా పండిత నెహ్రూకు సమర్పించడమైనది.

సమావేశానంతరం పండిత నెహ్రూ ఇక్కడినుండి కొడులో ఎలెప్పీకి బయలుదేరారు.

"మన దేశంలో ఎన్నో మతాలకు చెందిన వారున్నారు. కనుకనే మత ప్రసక్తిలేని రాజ్యాంగం నెలకొల్పడమైనది. ప్రజ

రేడియో

నవంబరు 28 బుధవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7.15 మద్రాసు (బి) వరకు 7-30 మద్రాసు (ఎ) వరకు 8 ఆంగ్లమున వా॥.

సు॥ 12.30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు సులభగీతమును వైశాల్యము. మనపరిసరాలు ముఖ్య ప్రసంగం వ్యాయామపాఠము పాఠశాల దినపత్రిక 1 సుద్రాసు వరకు 1.30 మద్రాసు (ఎ) వరకు 1.40 హిందీలో వా॥ 1 50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వరకు. 2.15 ఉన్నతపాఠశాలల విద్యార్థులకు విద్యార్థుల సమావేశము చిన్నపాఠశాలలే మంచివి చర్చ హిందీపాఠము 4 ప్రాథమికపాఠశాలల విద్యార్థులకు నిర్మాణము! చిత్ర ముఖ ఎఫిల్ టవర్ ప్రసంగం పి. సూర్యనారాయణ బదిలో బాలకాల పెన్నా రొచ్చాడు. నాటక సంగీతపాఠము

సా॥ 5-30 ఈమని వెంకటబుచ్చయ్యావారు వీణ 5.50 సూకల చిన్నపిల్లవారాలాపనలు 6-10 సాంకేతిక ప్రకటనలు వాతావరణము 6.20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6 30 గ్రామసుల కార్యక్రమం ప్రజారోగ్యము దర్శనవైద్యశాలలు వైద్యుని ప్రసంగం స్వతంత్రభారత వీరగేయం విశేషాలు ప్రకటనలు దరువు వాతావరణము 7 తెలుగున వా॥ 7.15 గ్రామసుల కార్యక్రమం అగస్త్యుని దక్షిణయాత్ర పురాణకాలక్షేపం కుంచుర్తి వెంకట నరసయ్య 7-30 సంగీత శిక్షణ 7-45 మద్రాసు (బి) వరకు 8 ఈ మని వెంకటసుబ్బారావు వీణ 8.30 సూకల చిన్నపిల్లవారాలాపనయ 9 ఆంగ్లమున వా॥ 9-15 క్రోకలు కోరిన రికార్డులు 9.30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7 30 ఆర్. కృష్ణవేణి రాధాకృష్ణన్ వీణ 8 ఆంగ్లమున వా॥.

సు॥ 12 30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు రమణమున 1 మహిళామండలి తమిళమున 1.30 గీతమంజరి (బి) 1-40 హిందీలో వా॥ 1.50 వీణం సంగీతం (బి) 2-10 (బి) వరకు 1-15 ఉన్నతపాఠశాలల విద్యార్థులకు 4 ప్రాథమికపాఠశాలల విద్యార్థులకు తమిళమున 4.30 పాశ్చాత్య సంగీతం (బి)

సా॥ 5.30 నయ్యర్ పాడుతూ హార్మోనియం 6 ఆంగ్లమున వా॥ 6 10 సాంకేతిక ప్రకటనలు వాతావరణము 6.20 ఎ లక్ష్మి 7 వీణం సంగీతం (బి) 7 30 అంత నమ్మకం 7-45 తమిళమున ప్రసంగం 8-15 టి ఎస్ విజయలక్ష్మి 9 ఆంగ్లమున వా॥ 9-15 ఆంగ్లమున ప్రసంగం 6-30 (బి) వరకు 10-30 ముగింపు

సుద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 వి. కృష్ణ 8 కర్ణాటక (బి) 7.30 (ఎ) వరకు.

మా॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 1 గీతమాలిక (బి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 వీణం సంగీతం (బి) 1-50 తెలుగున వా॥ 2 గొబు పాడ్యము పిల్లలు విద్యార్థులకు 2-15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు

సా॥ 5-30 (ఎ) వరకు 6-20 సాయం సంగీతం (బి) 6-30 గ్రామసుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామసుల కార్యక్రమం 7 30 (ఎ) వరకు 7-45 రాష్ట్రపరిపాలన విషయాలు ప్రసంగం 8 గీతిశం పునరాగమనం వాసక రచన గోవిందరాజుల వెంకటసుబ్బారావు 8.20 (ఎ) వరకు 9 30 వేణుగోపాలరెడ్డి ముఖ నీలం 10 శాస్త్రీయ సంగీతం (బి) 10-30 ముగింపు.

హైద్రాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7 15 తెలుగు హిందీలో వార్తల కార్యక్రమం సమీక్ష 7 20 ప్రేమా 7-30 తెలుగు (బి) రేడియో ఆంగ్లమున వా॥ 8-15 వెంకటరావు వంగాపేడ్కర్ 8.35 పయ్యాడి అహమ్మద్ 8.50 నాట నారాయణ్.

మ॥ 12.30 రికార్డులు 1 రాత్రి (బి) 1-10 సంగీతమంజరి (బి) 1.20 వీణ (బి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గీతమంజరి (బి) 1.50 తెలుగున వా॥.

సా॥ 5-30 హిందీలో పిల్లల కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6-10 సాంకేతిక ప్రకటనలు 6.20 మంజర్ అహమ్మద్ 6-35 నత్యనారాయణ్ 6-45 గ్రామసీమ 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ 8.30 ద్వారం వెంకటస్వామినాయుడు వయోలిన్ 8 45 సంస్కృత కార్యక్రమం 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 ఉర్దూనాటక 10 నయ్యర్ అహమ్మద్ 10-15 ముగింపు.

తిరుపతి, నవంబరు 24 : భారతదేశంలోని సింహళ హైకమిషనరు సి. కుమారస్వామిగారు కుటుంబసమేతంగా నిన్న పుదయం తిరుమలకు వచ్చి శ్రీ వెంకటేశ్వరుని సేవించారు. తిరుపట్టణంలోనికి రాగానే దేవాలయాధికారులు తగుసన్నాహాలతో ఎదురేగి స్వాగతమిచ్చారు. కుమారస్వామిగారు సాయంకాలం కారులో మద్రాసుకు వెళ్లారు.



అచ్చు సైన "ఇందు"

గడియారమును నష్టపుంది. పైనపరిగా చూపును చాలా కాలం సుపుము. 10 సం॥ గ్యారంటీ గోడ గడియారము అమ్మువారికి ఏలరం దరిపట్ట దొరకును.

జలాల్ అండ్ సన్సు,
46, రత్తన్ బజారు, మద్రాసు-3.
బ్రాంచి, అబిడ్‌రోడ్డు, హైదరాబాద్(ద.)

మద్రాసు రేసులు
1951-52
నవంబరు మీటింగు
2వరోజు బుధవారం: 28నవం1951.
'రేస్ క్లబ్' కప్.
డిశంబరు మీటింగు
ఆదివారము 2 డిశంబరు 1951.
'మద్రాసు' కప్

మదనకామేశ్వరీ వ్యాపారి

ఎవరు మెటామిడు. సర్కారు, నిజ నిజ. శుద్ధసత్యము, అతి పరిశుద్ధము, మోసలగు వాటిని ఖండించి, మంచి బలమును వీర్యసమృద్ధిత్వమును కలిగించుటలో అద్వితీయమైనది 2 రత్నీలు లాటరీ. 20 బంగారు పతకములు 2 పోస్టేజి ప్రత్యేకము

పి సి ఓ అండ్ కంపెనీ,
ఆయుర్వేదవిద్యాలయ, వెంకటగిరి,
(నెల్లూరుజిల్లా)

హైదరాబాద్ ఎన్నికల్లో పాల్గొంటున్న వివిధ పార్టీల ప్రముఖులు

హైదరాబాదు, నవంబరు 25 : హైదరాబాదు శాసనసభలోని 171 స్థానాలకు 11 వివిధపార్టీలకు చెందిన 555 మంది అభ్యర్థులు పోటీకి నిలిచారు. నలుగురు అభ్యర్థులు (అందరూ కాంగ్రెసువారే) పోటీ లేకుండానే ఎన్నికైనారు.

175 స్థానాలకు కలిపి మొత్తం 758 నామినేషను దాఖలైనాయి. అందులో 48 నిరాకరింపబడినాయి; 156 ఉపసంహరింపబడినాయి.

పార్టీలవారీగా పోటీదార్ల వివరాలిచ్చి : కాంగ్రెసు 169; సోషలిస్టులు 98; పీపిల్సు డెమొక్రటిక్ ఫ్రంటు 75; షెడ్యూల్ జాతుల ఫెడరేషను 20; ప్రజాంట్స్ అండ్ వర్కర్సు 17; ప్రజాపార్టీ 6; రామరాజ్యపరిషత్ 6; సోషలిస్టులలీస 3; డిప్రెస్డు తిరగతుల అసోసియేషను 3; హిందూమహాసభ 2; ఐక్యషెడ్యూల్ జాతుల ఫెడరేషను 1, స్వతంత్రులు 155 మంది.

ప్రజాప్రతినిధిసభకు హైదరాబాదునుకు కేటాయించిన 25 స్థానాలకైతే 23 స్థానాలకు 70 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. మిగిలిన రెండు స్థానాలకూ కాంగ్రెసువారు పోటీ లేకుండా ఎన్నికైనారు.

పార్టీలవారీగా ఆ పోటీదార్ల వివరాలిచ్చి : కాంగ్రెసు 23, సోషలిస్టు 13, పీపిల్సు డెమొక్రటిక్ ఫ్రంటు 12, షెడ్యూల్ జాతుల ఫెడరేషను 4, ప్రజంట్స్ అండ్ వర్కర్సు 2, ప్రజాపార్టీ 1, స్వతంత్రులు 15. [ఈ వివరాలన్నింటి మూడుగోంజులక్రితమే ఆంధ్రపత్రిక ప్రకటించింది.]

శాసనసభకు పోటీ చేస్తున్నవారిలో ఈ క్రిందివారు ముఖ్యులు :—

కాంగ్రెసు : దిగంబరరావు బిందూ (భోకర్) జనార్దనరావు దేశాయి (సింధనూరు) మాడిపాటి రామచంద్రరావు (మథిర) బూర్గుల రామకృష్ణరావు (పాన్‌వగర్) ఘాల్పుండ్ గాంధీ (ఒమెర్గా) వల్లూరి బసవరాజు (సికింద్రాబాదు) డాక్టరు జి. యస్. మేట్రోటే (ముషీరాబాదు) కాశీనాథరావు వైద్య (బీగంబజార్) అక్బరుఖాలీఖాన్ (హైదరాబాదు) పండితి నరేంద్రజీ (కార్వాన్) బక్కరాలీమీర్జా (మలక్‌పేట) కె. వి. రంగారెడ్డి (మహబూబు) పి. హనుమంతరావు (మహబూబ్ నగరు) యం. నరసింగరావు (కల్వకుర్తి) పుల్లారెడ్డి (ఆలంపూర్-గద్వాల్) యల్. కె. మరాఫ్ (రాయచూరు) జి. హనుమంతరావు (దేవదుర్గ) జి. రామాచారి (చించోలీ) విరూపాక్షప్ప (పాపూరు) ముకుందరావు పడ్గోంకర్ (పర్భాని) శ్రీమతి సంగం లక్ష్మీబాయి (భిన్‌స్వాడ) డాక్టరు చెన్నారెడ్డి (వికారాబాదు) మాడపాటి హనుమంతరావు (గజ్వేల్) యం. యస్. రాజలింగం (పరంగల్లు) జమలాపురం కేశవరావు (పాకాల) బొమ్మకంటి సత్యనారాయణరావు (పేమ్మూరు), ముత్యాలరావు (సికింద్రాబాదు-రిజర్వుడు), కె. ఆర్. వీరాస్వామి (కల్వకుర్తి-రిజర్వుడు);

సోషలిస్టులు:—బి. యస్. మహాదేవసింగ (సికిందరాబాదు), ఆర్. వి. బిడెప్ (హుమ్నాబాదు), యన్. బి. గిరి (సోమాజిగూడు), వై. యస్. రావు (బోథన్), కె. సోమయాజులు (యల్లందు), కిషన్‌రెడ్డి (హుజూరాబాదు), గుండి జగన్నాథం (రామన్నపేట), కాకా దేశముఖ్ (కన్నాద్), యస్. డి. అక్కి (గుల్బర్గా), శివరామ శాస్త్రి (ముషీరాబాదు), జి. వెంకటేశం (హుజూరాబాదు-రిజర్వుడు), పోచయ్య (ఆందోల్-రిజర్వుడు.)

పీపిల్సు డెమొక్రటిక్ ఫ్రంటు:—రావి నారాయణరెడ్డి (భువనగిరి), మర్రుం మోహియుద్దీన్ (పులిబండ), డాక్టరు యన్. యం. జయమార్య (హుజూర్‌నగరు), జి. యన్. మరాఠ్ (బోరంగాబాదు), వి. డి. దేశపాండే (నాందేడ్), బద్దం యల్లారెడ్డి (జగత్యాల), ఎ. డి. పూర్ణారెడ్డి (సిద్దిపేట), అక్తార్ హుసేన్ (జనగాం), వి. కె. ధాగే (హుసకపల్లి), ఆరుట్ల కమలాదేవి (ఆలేరు).

షెడ్యూల్ జాతుల ఫెడరేషను: కృష్ణమాచే (ఇబ్రహీంపట్నం), సుదర్శనం (నాగరకర్నూలు), విఠలాల్ జీవన్జీ (కామారెడ్డి), బాలకృష్ణసీతారాం (భోకార్దన్), మాధవరావు (హింగోలీ).

155 మంది స్వతంత్రులలో కూడా చాలామంది కాంగ్రెసువారు లున్నారు. అధికార కాంగ్రెసు అభ్యర్థులకు ఎదురునిలుస్తున్నారు. వారిపై కాంగ్రెసువారు క్రమశిక్షణదర్య తీసుకోదలచినారు.

బొజ్జం నరసింహులు (నాందర్ ఘాట్), బి. యస్. వెంకటరావు (సికిందరాబాదు-రిజర్వుడు), సి. యస్. నాయుడు (ఇబ్రహీంపట్నం), సి. సత్యలింగం (మహబూబు), శిరజ్ గౌడ (ఆందోల), పర్వతాలు (దేవరకొండ), కొమరెడ్డి (కూకట్పల్లి), పంపత్ రావు (పాలకుర్తి), యస్. గోవిందం (యల్లందు), పి. జనార్దనరావు (జనగాం) గార్లు అందులో కొందరు.

హైద్రాబాద్ సోషలిస్టు అభ్యర్థి

హైదరాబాదు, నవంబరు 26 : సంస్థాన శాసనసభకు అభ్యర్థిగా నిలువబడుచున్న యన్ యన్ రాఘవరావు (సోషలిస్టు) తమకు పరోక్షంలో నామినేషన్ దాఖలు చేయలేకపోయినట్లు పార్టీ కార్యాలయం వారివల్ల తెలియవచ్చింది. తగిన రాకపోకల సౌకర్యాలు లేక, దుర్గాసింగ్ హౌస్ నుల్లాఖెక్కి, జిల్లా తన గ్రామానికి 12 మైళ్ల అవతల బస్సు నందుకోవలసి వచ్చిందట. కాని, ఆ సమయానికి సరిగ్గా ఆయనకు మలేరియాజ్వరం రావడంమూలాన నుల్లాం దాగ ఆయన 3 మైళ్లకుమించి వెళ్లలేక పోయాడట. అక్కడికి ఆయన కప్పగాతిప్పి పోయేటంతపని అయి, విధిలేక ఆయన యింటికి తిరుగుముఖం పట్టవలసి వచ్చిందట.

గద్వాలలో నామినేషన్ల పరిశీలన

గద్వాల, నవంబరు 17 : గద్వాల-అలంపురం జనరల్ సీటుకు 5 మంది, రిజర్వుడు సీటుకు యిద్దరు నామినేషనులు దాఖలుచేశారు. నేడు జరిగిన పరిశీలనలో డెమొక్రటికు ఫ్రంటు అభ్యర్థి విజయమోహనరెడ్డిగారి నామినేషన్ ప్రతి పూరణ సరిగా లేనందున తోసివేశారు. స్వతంత్ర అభ్యర్థి చంద్రశేఖరరెడ్డిగారి అభ్యర్థిత్వింపట్ల కొన్ని అభ్యంతరాలు లేవదీయబడినవి. రిటర్నింగు ఆఫీసరు నిర్ణయం వాయిదా పడింది. (స్వ. వి.)

కాంగ్రెసు అండను వుండ గద్వాల ముసల్మానుల వాగ్దానం

గద్వాల, నవంబరు 17 : మోమిన్ మహాలాలోని మహమ్మదీయులు ఇటీవల యీ మసీదులో సమావేశమై నారు. పాగా పుల్లారెడ్డి, టి. నాగప్పగార్లు కాంగ్రెసు ఆశయాలను వివరించారు. గద్వాలలోని వేల మహమ్మదీయులు తామంతా కాంగ్రెసు అండ నుండగలమని ముస్లిం నాయకులు తెలిపారు. చేనేత పారిశ్రామిక కార్యకర్తలు కూడా యిలాగే కాంగ్రెసును బలపరుస్తామని వాగ్దానం చేశారు. (స్వ. వి.)

మద్రాసులో నెహ్రూ కార్యక్రమం

మద్రాసు, నవంబరు 26 : భారతప్రధానమంత్రి అ. భా. కాంగ్రెసు అధ్యక్షులు పండిత జవహర్ లాల్ నెహ్రూ రేపు మధ్యాహ్నం 11-నర గం. లకు తిరువాంకూరు కొచ్చిన్ సంచారానంతరం మద్రాసుకు ప్రత్యేక విమానంలో వస్తున్నారు. వెంటనే గవర్నరు భవనానికి వెళ్లిపోయి మధ్యాహ్నం శ్రీ మతి అమ్మాస్వామి దాధిశ్ అతిథ్యాన్ని స్వీకరిస్తారు. మధ్యాహ్నం 3 గం. లకు మ్యూజియం శతవార్షికోత్సవానికి అధ్యక్షత వహించి జాతీయ చిత్రకళా మందిరాన్ని ప్రారంభిస్తారు. సాయంత్రం 5 గం. లకు గవర్నరుగారు రైనా సంస్కృతరాయబార వర్గానికి ఇచ్చే అల్పాహారవిందులో పాల్గొంటారు. 6 గం. లకు ఐలెండ్ గ్రౌండ్సులో జరిగే బహిరంగ సభలో మాట్లాడుతారు. రాత్రి గవర్నరుగారి ఆతిథ్యాన్ని స్వీకరిస్తారు. 28 ఉదయం బయలుదేరి ఢిల్లీ వెళ్లిపోతారు.

ఆంధ్రలో నెహ్రూ పర్యటన

విజయవాడ, నవంబరు 26 : డిశెంబరు ఆఖరువారంలో నెహ్రూ ఆంధ్రదేశంలో రెండురోజులపాటు పర్యటిస్తారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి అల్లూరి సత్యనారాయణగారు ప్రకటిస్తున్నారు. నెహ్రూ పర్యటనలో దినవారీ తాత్కాలిక కార్యక్రమం నిర్ణయమైనది.

డెంగుడూరు: విమానంలో వచ్చి, అక్కడనుండి నెహ్రూ కారులో హిందూపురంనేరి అక్కడనుండి ప్రత్యేక రైలులో బయలుదేరి ఆ ఒక్కరోజులో నే అనంతపురం, ధోన, నంద్యాల, నరసరావుపేట, గుంటూరుపట్టణాలకు వస్తారు. మరునాడు విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, కొవ్వూరు, రాజమండ్రి, పామర్రు కోట, విశాఖపట్టణం పట్టణాలను చూస్తారు.

పర్యటన కార్యక్రమాన్ని మరొకరోజు పొడిగించమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసువారు నెహ్రూను కోరారు. (స్వ. వి.)

ప్రకటన

ఈ క్రింద పేర్కొనబడిన మా ఆంధ్ర దైనిక పత్రికవారు, భారతీయ పత్రికలను వారి స్వంతిబ్యూటి పై విక్రయించుటకు ఈ క్రిందివారిని 24-11-51 నుండి నియమించబడినవారు.

1. చింతామణిలో (కోలారుజిల్లా) శ్రీ కె. విశ్వనాథన్ పత్రికారిని
2. కుప్పంలో (చిత్తూరుజిల్లా) శ్రీ కే. సూర్యనారాయణరెడ్డి
3. Robertsonpet (కోలారుజిల్లా) శ్రీ T. R. P. నాయర్

మేనేజరు, ఆంధ్రపత్రిక.

62 స్థానాలకు 425 నామినేషనులు

మదరాసునుండి పార్లమెంటుకు వివిధపార్టీల పోటీ

మదరాసు, నవంబరు 25: ఈరాష్ట్రములోని 62 పార్లమెంటరీ నియోజకవర్గాలనుండి బాదాపు 425 నామినేషన్ పత్రాలు దాఖలు అయివుండలూయి.

ఇందులో కాంగ్రెసుఅభ్యర్థులు 98, స్వతంత్రులు 173, కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ 31 సోషలిస్టులు 29, కమ్యూనిస్టులు 29, కృషికర్ లోక్ పార్టీ 18, టాయిలర్సుపార్టీ 10, ఇతర పార్టీలకు చెందిన 10 మంది అభ్యర్థులున్నారు.

లోగడ ప్రకటించబడిన 59 నియోజకవర్గాల వివరాలు గాక బుగిలిన 3 నియోజకవర్గాలలో దాఖలయిన 29 నామినేషనులు పార్టీవారీగా ఇల్లా వున్నాయి. (వివరాలు 25 తేదీ ఆంధ్రపత్రికలో ప్రకటించబడ్డాయి.)

కాంగ్రెసు-5, కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ-5, రిపబ్లిక్ పార్టీ-3, టాయిలర్సుపార్టీ-2, స్వతంత్రులు-7, సోషలిస్టులు-3, జస్టిస్-1, ఫార్వర్డుబ్లాక్-1, షె. జా. ఫెడరేషన్-1, కృషికర్ లోక్ పార్టీ-1.

నామినేషన్ల సంఖ్యాబాహుళ్యం!

కె. వరదాచారి హర్షం

తిరుపతి, నవంబరు 22: చిత్తూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు ఎం. ఎల్. ఎ. కె. వరదాచారిగారు అన్ని జిల్లాలలోనూ నామినేషన్లు అసంఖ్యాకంగా వచ్చిపడ్డందుకు తమ హర్షాన్ని వెలిబుచ్చుతూ ఒక ప్రకటన చేశారు. ఇప్పుడు యింతమంది తమతమ మార్గాల ననుసరించి దేశసేవకై ముందుకు రావటంవల్ల వయోజనులకు వోటుహక్కు కల్పిస్తూ రచింపబడిన నవభారతరాజ్యాంగం ఫలప్రదమైనట్లు ఎంచవచ్చునని ఆయన అంటున్నారు. మేధావంతు లనబడేవారు సంశయగ్రస్తులైపున్నా, ప్రజాపామరస్వంతంత్రం కాంగ్రెసు అండనే వుండగలదని తమ విశ్వాసంగా పేర్కొన్నారు. తమజిల్లాలో యీ విషయం జనవరి 21 న ఋజువు కాగలదంటున్నారు. (స్వ. వి.)

విశాఖపట్టణంలో నమూనా ఎన్నికలు

విశాఖపట్టణము, నవంబరు 18 :—నమూనాఎన్నికలునిన్న ఎన్నికకలెక్టరు ఆఫీసులోజరిపారు. పోలింగు ఆఫీసర్లకూ నమూనాస్థానాలకు పోలింగు విధానములో శిక్షణ ఇచ్చారు. చాలామంది స్త్రీలు, పురుషులూ నమూనా ఎన్నికలలో పాల్గొన్నారు. (స్వ. వి.)

రైతుకూలీ ప్రజాపార్టీ అభ్యర్థుల సంతకాలు

విజయవాడ, నవంబరు 26 : ఈ 29 లోగా తమపార్టీ అభ్యర్థులందరూ ఒక్కొక్కరు 6 చొప్పున నమూనా సంతకాలుచేసి పార్టీ కేంద్రకార్యాలయానికి పంపవలసి ఉంటుందని ఆంధ్ర రైతుకూలీ ప్రజాపార్టీ కార్యాలయ ప్రధాన కార్యదర్శి తెలుపుతున్నారు. ఈపని జరుగకపోతే ప్రభుత్వం పార్టిచిహ్నం యీయకపోవచ్చునని తెలుపుతున్నారు.

గుడివాడ కళాశాల

ఆంధ్రాభ్యుదయోత్సవములు

గుడివాడ, నవంబరు 18 : స్థానిక కళాశాల విద్యార్థిసంఘ యాజమాన్యమున యీ15, 16, 17లలో ఆంధ్రాభ్యుదయోత్సవములు వుయ్యూరు కుమారరాజా ఎం. ఆర్. అప్పారావుగారు సభాధ్యక్షతవహించి ఉత్సవం ప్రారంభింపచేశారు. చిట్టా బాలకృష్ణశాస్త్రి, కాశీనాథుని పూర్ణమల్లిఖార్జునుడుగార్లు నాటివస్తువులు తిరువాతి రెండురోజుల కార్యక్రమములలో జమ్ములమడుగ మాధవరామశర్మ, పాలగుమ్మి పద్మరాజు, పండితరాజు, పెనుమత్సా సత్యనారాయణరాజు, అవుల గోపాలకృష్ణమూర్తి, నండూరు సుబ్బారావు, ప్రయాగ నరసింహశాస్త్రి, స్వామిసీతారాంగార్లు పాల్గొన్నారు. చిట్టా దామోదర్ శాస్త్రిగారు, ప్రజారాం అనే శీర్షకగల కొన్ని పద్యాలను చదివారు. పాటలు తరపున జి. వి. అప్పారావు, విద్యార్థిసంఘం తరపున వి. రాధాకృష్ణమూర్తి, కార్యనిర్వాహకవర్గము తరపున కె. కృష్ణమూర్తిగార్లు తమ వందనములు తెలిపారు. విద్యార్థులు తెలుగు, యింగ్లీషు నాటికలు ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ పతి శ్రీమతి త్యాగరాజు, వినోద వేషధారణలలోనూ నాటికలలోనూ ఎన్నికయిన విద్యార్థులకు బహుమతులను పంచిపెట్టారు. (స్వ. వి.)

కడపజిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు

కడప, నవంబరు 20 : ఈ జిల్లాలో ముఖ్యంగా ఇరిగేషన్ ప్రాజెక్టులు, గోడ్లు నిర్మాణానికి చెందిన 70 పనులు ఆమోదంపొందియున్నవని జిల్లా కలెక్టరు సి. వివేకానంద మూర్తిగారు యిటీవల జిల్లా ప్రజాపార్టీ అధ్యక్షుడు వై. అదినారాయణ రెడ్డిగారు చేసిన అభ్యర్థనకు సమాధానంగా చెప్పారు. పంటలు సాగైనందువల్ల ప్రజలు పశేబాధలు తగ్గినవనీ యీ పనులు తిలపెట్టి, పిటిలోగన్ని అస్సుజేయరం భించామని కూడా చెప్పారు. రాయచోటి తాలూకాలోని కంపాలమ్మ చెరువు నుగమ్మడు పనులు అరంభం కానున్నవని తెలియచేశారు. స్వ. వి.

'కాంగ్రెసు బలపర్చండి' అమలాపురంతాలూకా ప్రజలకు వెంకట్రావుగారి విజ్ఞప్తి

పోలవరం, నవంబరు 22 : కళా వెంకటరావుగారు అమలాపురం తాలూకా బిలెండు ఫీర్కా గ్రామాలలో కాంగ్రెస్ ఎన్నికలప్రచారం చేస్తూ "స్వతంత్ర భారతి దేశాభ్యుదయానికి కంకణం కట్టుకొని పంచిన్ నెహ్రూ అధ్యక్షతన ప్రపంచ దేశాలలో మన దేశానికి గౌరవప్రదమైన స్థానాన్ని సంపాదిస్తూ కాంగ్రెస్ కి వోటివ్వండి." అని ఉద్బోధించారు.

మొన్న మధ్యాహ్నం అమలాపురం నుండి ఇక్కడకు వచ్చిన వెంకట్రావుగారికి దంతులూరి వెంకటకృష్ణంరాజు, దంతులూరి సుబ్బరాజు, కళారి సుబ్బరాజుగార్లు నాయకత్వాన గ్రామస్థులంతా ఎదురేగి స్వాగతమిచ్చారు.

రాజా కౌశర్లపూడి బుచ్చి కృష్ణంరాజు, భూపతిరాజు అచ్యుతరామరాజు, భూపతిరాజు సూర్యనారాయణరాజుగార్లు వెంకట్రావుగారిని ఆహ్వానించి గ్రామంలోనికి తీసుకొనివెళ్లారు. బుచ్చి కృష్ణంరాజుగారి యింటివద్ద టి తీసుకొని శ్రీ వెంకటరావుగారు టి. కొత్తపల్లికి వెళ్లారు. వట్టూరి వెంకటస్వామి, సుసర్ల సాంబమూర్తి ప్రభృతులు వెంకటరావుగారికి స్వాగతమిచ్చారు. 'ఇచ్చట పంచాయతీబోర్డు అధ్యక్షులిని ఆధ్యక్షతన జరిగిన బహిరంగసభలో మంత్రిగారు ప్రసంగిస్తూ రాబోవు ఎన్నికలలో కాంగ్రెస్ నే బలపర్చవలసిందిగా కోరారు. రాత్రికి జి. వేమవరం వాస్తవ్యులు గాలిదేవర పట్టాభిరామయ్యగారి ఆతిథ్యాన్ని స్వీకరించి 21 వ తేదీ ఉదయ మే స్టీమరుమీద బయలుదేరి బలుసుతిప్ప వెళ్లారు. గ్రామ అగ్నికుల క్షత్రియుల ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. వెంకటరావుగారు కాంగ్రెసుఎన్నికల ప్రణాళికను విపులీకరించి, కాంగ్రెసు అభ్యర్థుల విజయానికి తోడ్పడవలసిందిగా విన్నవించారు. గ్రామ అగ్నికుల క్షత్రియులు తమ కష్టనిష్టూరాలను వెంకట్రావుగారికి విన్నవించి తమకు ప్రభుత్వంవారు చేయవలసిన న్యాయమైన పోకర్యాలనుసరించి అర్థించారు. తాము చేయగలిగింది తిప్పక చేయగలనని వెంకట్రావుగారు హామీయిచ్చారు.

మూలపొలం గ్రామం విచ్చేసి ఆకుల సత్తిరాజుగారి ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో వెంకటరావుగారు ఉపన్యసించారు. ఇచ్చటనుండి పరివారంతో స్టీమరుమీద వల్లి కేశనకుర్రుపాలెం వాస్తవ్యులు గాదిరాజు రామరాజుగారి ఆతిథ్యం స్వీకరించి తిళ్లకుప్పచేరారు. పంచాయితీబోర్డు అధ్యక్షుడు, ఇతర ప్రముఖులు స్వాగతమిచ్చారు. కేశనకుర్రు, పెదుర్లంక గ్రామాలు చూచుకొని పాతపిడరం చేరుకొన్నారు. ఇక్కడ జరిగిన బహిరంగసభలో ప్రసంగించి పిమ్మట కొమరిగిరివల్లి కలిదిండి సీతారామరాజుగారి ఆతిథ్యాన్ని స్వీకరించి రాత్రి 1 గం. కు అమలాపురం చేరుకొన్నారు.

ఈ పర్యటనలో వెంకట్రావుగారి వెంట జిల్లాబోర్డు ఉపాధ్యక్షులు శ్రీ యస్. వి. స్వామినాయుడు, జిల్లా కాంగ్రెసు ప్రముఖులు పెక్కుమంది ఉన్నారు. (స్వ. వి.)

కాంగ్రెస్‌ను బలపరుచ జాంబవానుల నిశ్చయం

పోలవరం, నవంబరు 22 : అమలాపురం తాలూకా బిలెండు ఫీర్కా జాంబవానుల మహాసభ నిన్న పులుసుగంటి పద్మనాభంగారి అధ్యక్షతను కేశనకుర్రు గ్రామంలో జరిగినది.

వెనుకబడిన జాతులపట్ల ఏ యితర రాజకీయపార్టీకంటేకూడా కాంగ్రెస్ వారే నిర్దిష్టమైన కార్యక్రమం కలిగి పనిచేస్తూండడంవల్ల రాబోవు ఎన్నికలలో జాంబవానులంతా కాంగ్రెస్ నే బలపర్చాలని మహాసభలో తీర్మానించారు. త్వరలో తాలూకా మహాసభ కూడా జరుపుటకు తీర్మానిస్తూ అందుకుతగిన సన్నాహాలు చేయుటకు ఉందుర్తి పరమానందం, లంక రామస్వామి, సుమిమ్మడివరపు ఏసుదాసు, నవరిపు యాకోబు, లంక తాతయ్య, తోట్టర మూడి సుబ్బారావుగార్లతో ఒక కమిటీని నియమించారు. (స్వ. వి.)

వ. గోదావరిజిల్లాలో కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం

ఏలూరు, నవంబరు 22 : పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు సంఘ కార్యవర్గం యీ 19 వ తేదీన తాడేపల్లిగూడెం రూరల్ బంగళాలో డా॥ మూల్పూరి రంగయ్యగారి అధ్యక్షతన సమావేశమై, ఎన్నికల ప్రచారమూ, జిల్లాను, రెండు జోనులు (ప్రాంతాలు) గా విభాగించుటకు తీర్మానించారు. మొదటిజోను తణుకు తాడేపల్లిగూడెం, తిరువరం, నర్సాపురం. రెండవజోను ఏలూరు, చింతలపూడి, పోలవరం, కొవ్వూరు. ఏలూరు జోనుకు జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు, తణుకుజోనుకు జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి బాధ్యత వహించాలని తీర్మానించారు. (స్వ. వి.)

ఉమరపల్లి శేషవేణి బాలాజీరావుగారి అనంతపురం జిల్లా జడ్పి ఆర్. కృష్ణస్వామిగారు విచారించి, నిందితులకి తీవ్ర దండనాలు కలిపించాలని విధించారు. దోషి పూర్వపు శార్దమై మూడు నమ్మకాలపలో భార్య ప్రాణం తీశాడని న్యాయాధిపతి అభిప్రాయపడ్డాడు. (స్వ. వి.)

అంబాజిపేట (నరసాపురం)లో పట్టణపంచాయతీ శిక్షణ శిబిరానికి యీ 27 వ గాంధీ మారిగల్యోత్సవం రావుగారు ప్రారంభోత్సవం చేస్తారు.

కృష్ణాజిల్లా యువజన కాంగ్రెసు సమావేశం యీ 29 వ బందరులో మ. 1 గం. కు జరుగుతుంది.

టెండరు నోటీసు

1. ఈ దిగువ నమోదుచేసిన కృష్ణా జిల్లా బోర్డు పనులకు సీలు చేయబడిన టెండర్లు (హైదేవ) డివిజనల్ యింజినీరుగారివల్ల వారి ఆఫీసులో 14—12—51 తేది సాయంత్రము 4 గంటలవరకు లీసికోనబడును.

2 ఇతరవివరములు, టెండరు ఫారములు ప్రతి ఒక నకలుకు రు 10-2-6 వంతున చెల్లించి 6—12—51 తేదినుండి పదరు ఆఫీసులో పొందవచ్చును.

3. ప్రతి టెండరుతో కట్టవలసిన డిపాజిట్టు మొత్తము పదరు పనికి ఎదురుగా నమోదు చేయబడినది

వరుస నెంబరు	పని పేరు.	కంట్రాక్టరుడు మొత్తము	డిపాజిట్టు కట్టవలసిన మొత్తము
--	కోడుకల్లువద్ద క్యాంబెల్ కాలువపైన వంతెన నిర్మాణమునకు.	రు. 76,000/-	రు. 3,750/-
2.	ఇందుపల్లి తెల్రాయి రోడ్డు 2/2 మైలులో రోడ్ డ్యూమ్ కట్టుటకు	రు. 84,000/-	రు. 4,200/-
3.	బందరు హైదరాబాద్ రోడ్డు 7/4 మైలు నుంచి తిరక

మీకు ఏం కావలసిందీ అడగండి
బహుమానం రు. 1000/-

మీకు ఎన్ని కష్టాలు వచ్చినా వదలరు. పోయిన డబ్బులకు మనస్తాపం. నష్టపోయాం. పరీక్ష దానా ప్రేమ యితర విషయాలలో గెలవాలి. ఉద్దేశ్యాన్ని అర్థంగా మార్చుకోటానికి మీరు జీవితాన్ని తెలుసుకోటానికి ఒక ఇంద్రజాలపు వుంగరం (Mesmerism Ring) కోసం నేడే ఆర్డరు యివ్వండి, ఖరీదు ఓకటి రు 0-12-0 మూడు కు 2-4-0 పనిచేయలేదని రుజువుచేయువారికి రు 1000-0-0 బహుమతి యివ్బబడును.

Mahamuni Jotish Ashram.,
Putlighar, AMRITSAR.

కృతజ్ఞత

శ్రీ శే॥ నాగవరపు బుచ్చి

అబ్బాయిగారి పేరిట మాచే ది 18-11-51 ని జరుపబడిన "బుచ్చి అబ్బాయిగారి శిలావిగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ" సందర్భమున మాకు శుభకాంక్షలు, ఆశీస్సులు పంపిన బంధుమిత్రులకు మా కృతజ్ఞతా పూర్వక వందనములు. ఈ సందర్భమున మాచే ఏర్పాటు చేయబడిన "పండిత సన్మానము"నకు విచ్చేసి, మదర్పిత బహుకృతుల స్వీకరించిన తెలుగు పండితబృందమునకు మా నమస్కృతులు.

నాగవరపు శేషగిరిరావు
సుభద్రా దంపతులు,
(నాగవరపు బుచ్చి అబ్బాయి సన్ ఆఫ్ రాజమండ్రి).

కావలెను

చదువుకొని వ్యాపారమునం దాసక్తగలిగిన వ్యక్తులనుండి "రీజనల్ ఆఫీసర్లుగా, 300-5-340 ఇ. బి. 10-400/- వేతనం జీతంపైని పనిచేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. జాలీలుకొద్దిగా నున్నవి. రు 6/- హోల్డేజ్. స్టేషనరీ వగైరా ఖర్చులు యివ్వబడును 5% కోరు 500/- పెట్టుబడి పెట్టగలిగి, ఆఫీసుకు స్వంత వసతిగలిగి, ఆర్గనైజింగ్ అనుభవము కలిగినవారే - యోగ్యతా పత్రములతో దరఖాస్తు చేయవలెను ఇన్‌టర్వ్యూకు ప్రెయింగులకు స్వంత ఖర్చులు పెట్టుకొనవలెను వివరములకు :

MESSRS VENUS ART MOVIETONE LTD
(FILM PRODUCERS DISTRIBUTORS & EXHIBITORS) 7 POLLOCK STREET CALCUTTA

ధాతువర్ధని

ఉర్లనిస్థిమితానికి ఎలాగ్ సమైనది కాళ్ళ నొప్పులు, బలహీనత, గుండెదడ, మేహములు, విక్కాక, అతిమూత్రం మొ॥ అందించి ఇంద్రియమును వృద్ధిపరచి అధిక సంతోగశక్తినిచ్చును పీసా రు 4-12, పి పి. రు. 0-14-0

వైద్య దూబగుంట సుబ్రహ్మణ్యం
ఇండియన్ మెడిసిన్ హౌస్
బుకింగ్ హాంపేట - విజయవాడ 2.
(లక్ష్మీ టాకీసు వద్ద)

మీబిడ్డజబ్బుగానుండి అవస్థపడుచున్న యెడల బి. సి పి. డబ్ల్యు

గ్రైప్ మిక్శ్చర్

దివ్యంగా పనిచేయును.
అజీర్ణము, పిత్తము, బంక విరేచనములు పండ్లువచ్చుకాలమునసాధారణముగకలుగు జబ్బులు దగయిరా లన్నిటిని కుదుర్చును

BENGAL CHEMICAL
కలకత్తా, బొంబాయి, కాన్పూరు.
ఏజంట్లు: ఎం దేవాయి గొండర్ & కో.,
41 బందరువీధి, మద్రాసు

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No 7 Thambu Chetty Street, Madras

'మలేరియా నివారణకు మేము ఖర్చుపడలేము'

ప్రభుత్వానికి కర్నూలు జిల్లా బోర్డు విజ్ఞప్తి

కర్నూలు, నవంబరు 20. మలేరియా నివారణకు తాము యీ జిల్లాలో 11-10-51 వరకు ఖర్చుపెట్టిన మొత్తములో 2/3 వంతు భాగం యిమ్మని కోరుతూ ప్రభుత్వం జిల్లాబోర్డుకు వుత్తరువు పంపింది. ఈ విషయమై యిరవల బి. వి. సుబ్బారెడ్డిగారి అధ్యక్షతను జరిగిన సమావేశంలో జిల్లాబోర్డు నిర్వహించి యిప్పుడు ఉన్న జిల్లాబోర్డు ఆర్థిక పరిస్థితులలో మలేరియా నివారణకు తామెంతి మాత్రమూ ఖర్చు చేయలేమని ప్రభుత్వానికి తెలుపుతూతీర్మానించాము. ప్రభుత్వం పంపిన ప్రస్తుతపు వుత్తరువును రద్దు చేయటమే కాక, లోగడ యీ పద్దుకింద జిల్లాబోర్డు వద్ద నుండి రాబట్టుకొన్న మొత్తాలన్నిటినీ ముదరాయిమ్మని కూడా జిల్లాబోర్డు వారు ప్రభుత్వాన్ని కోరారు.

ఈ జిల్లాలో మలేరియా నివారణ కార్యక్రమం 4-10-51 నుండి ఒక సంవత్సరంపాటు జరుప బోతున్నామనీ, యిందుకయ్యే ఖర్చులో కూడా జిల్లాబోర్డు 2/3 వంతు భరించాలని ప్రభుత్వం తెలియ చేసింది. ఈ స్కీముకోసం డబ్బు ఖర్చు చేయటం తమకు చేతకానిదని జిల్లాబోర్డు ప్రభుత్వానికి తెలుపుతూ, పూర్తి ఖర్చును ప్రభుత్వమే భరించవలసిందిగా కోరారు. లేదా-ఆ స్కీమును వదలి వేయమని సూచించారు. అదీ లేకపోతే, రాయలసీమ అభివృద్ధి సంఘంవారు యీ ఖర్చులు భరించేటందుకు అనుమతించ మన్నారు.

18-7-51 నుండి బోర్డు సమావేశాలకు హాజరుకాక సభ్యత్వం పోగొట్టుకొన్న విశాలాక్షి, కె. పి. కొండారెడ్డి, టి. వెంకయ్య, కె. వి. సుబ్బారెడ్డి, మహబూబ్ పీరాక్‌గార్ల సభ్యత్వాలను పునరుద్ధరిస్తూ మరొక తీర్మానం చేశారు. (స్వ. వి.)

నిడదవోలులో పాకీవారి సమ్మె

నిడదవోలు, నవంబరు 20: ఈవూరిలో పాకీవారు కడుపుబత్తేలు, సెలవులు, పరికరాల విషయంలో కొన్ని మార్పులు కోరుతూ నోటీసు యిచ్చి, యిటీవల ఒకరోజున సమ్మె ఆరంభించారు సమ్మె జరిగినన్నాడు పంచాయతీబోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు కొమ్మారెడ్డి అర్జున నాయులుగారు కొనిటరీ పంచాయతీబోర్డు సిబ్బంది సహాయంతో రోడ్డులు తుడిపించారు వాటి పాయఖానాలు జిల్లా ఆరోగ్యశాఖాధికారి వచ్చి సలహాలు యిచ్చిన మీదట పాకీపనివారు సమ్మె ఏ షరతులూ లేకుండా విరమించారు. వారి కోర్కెలలో వీలైనవాటిని తీర్చటానికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ప్రయత్నిస్తున్నారు. (స్వ. వి)

నర్సారావుపేట పాకీవారి సమ్మె నోటీసు

నర్సారావుపేట, నవంబరు 17 ఈవూరిలో పాకీవారు జీతాలు బత్తేలు మొదలైనవాటి హెచ్చింపును కోరుతూ 15 రోజుల సమ్మెనోటీసు యిచ్చారు. పురపాలక సంఘంవారు యిటీవల ఆర్థికపర సమావేశం జరిపి, వీరి కోర్కెల విషయం చర్చించి, యింతవిషయమై జిల్లా కలెక్టరుకు తెలిపి, తగు సహాయం చేయగలమని నిర్ణయించారు. (స్వ.వి.)

హోసపేటలో పాకీవారి వేతనాల హెచ్చింపు

హోసపేట, నవంబరు 22 : జీతాలు పెంచకపోతే యీ 25 నుంచీ సమ్మె చేస్తామని మునిసిపల్ పాకీవారు లోగడ యిచ్చిన నోటీసు విషయమై పురపాలక సంఘం మొన్నటి అత్యవసర సమావేశంలో చర్చించి వారి వేతనాలు హెచ్చింప నిశ్చయించింది. స్వ వి.

రాష్ట్రోపాధ్యాయ పండిత పరిషత్తు

రాష్ట్రోపాధ్యాయ పండిత పరిషత్తు కార్యవర్గం యిటీవల కావలిలో సమావేశమై, 19 వ మహాసభను డిసెంబరు కడపటివారంలో కడపలో జరుపుటకు తీర్మానించినది.

యం యల్. సి. స్థాపనమునకు పరిషత్తు తరపున ఒక అభ్యర్థిని నియమించుటకుగూడా నిశ్చయించినది. పండితుల ట్రైనింగుకు యస్. యస్. యల్. సి నిర్బంధము తొలగింపవలెనని ఉపాధ్యాయ పండితులు యస్. యస్. యల్. సి పరీక్షకు హాజరగుటకు మరి మూడేండు వ్యవధి ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరినది.

తక్కువ రాబడిదార్లకు భూముల పంపిణీ

కిందరాబాదు, నవంబరు 24 వీడు భూములను తక్కువ ఆదాయంగల తిరగళులకు పంచిపెట్టే విషయం ప్రస్తుతం హైదరాబాదు, మద్రాసు ప్రభుత్వాలు తీవ్రంగా ఆలోచిస్తున్నాయి.

వరంగల్లుజిల్లాలో సాగులేకుండా బోలెడన్ని వీడుభూములు పడి ఉన్నాయి 62,870 ఎకరాలు తక్కువ పంపిణీకి తియారుగా ఉన్నాయి. పంపిణీ త్వరలో ప్రారంభం కావచ్చు.

ఈ వీడు భూముల పంపిణీకి ఒక ప్రత్యేకోద్యోగిని నియమించబోతున్నారు. భూములు లేనివారందరూ ఆయా ప్రాంతాల తిరాసీదార్లకు డిసెంబరు 15 లోపల గా దరఖాస్తులు పెట్టుకోవచ్చు. ఈ భూములు సాగుచేసుకొనేవారు మొదటి మూడేండ్లూ భూమిశిస్తు చెల్లించనక్కరలేదు.

పెట్రోలు మంటలవల్ల నందికొట్కూరులో ఆరుగురి మరణం

జిన్నింగ్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదం

కర్నూలు, నవంబరు 25 : నందికొట్కూరు తాలూకాలోని ప్రముఖ కాంగ్రెసువాది దొడ్డ శివారెడ్డిగారు మరి రెండు నందికొట్కూరు గ్రామంలో విషాదమరణం పాలైనట్లు ఖుక్కడనున్నవారు తెలియచ్చిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

గడచిన రాత్రి కాంగ్రెసు ఎన్నికల ప్రచార సందర్భంలో తిరుగుతున్న శివారెడ్డిగారి కారులో పెట్రోలు అయిపోగా జిల్లాబోర్డు సభ్యుడు రామలింగేశ్వర రెడ్డిగారి దగ్గరకువెళ్లి పెట్రోలు కావాలని అడిగారట. రామలింగేశ్వర రెడ్డిగారి జిన్నింగ్ ఫ్యాక్టరీలోనుండి పెట్రోలు తీసుకోవలసి వచ్చినందువల్ల, అక్కడకు శివారెడ్డి, వారినాకరు వెంకటేశ్వర్లు, రామలింగేశ్వర రెడ్డిగారి కుమారులు శేషారెడ్డి, జనార్దనరెడ్డి, మరొక విద్యార్థి కలసి దీపంపట్టుకొని ఫ్యాక్టరీలోని గిడ్డంగికి వెళ్లారట. వీరివెంట రామలింగేశ్వర రెడ్డిగారి నౌకరు చిన్నప్పకూడా వెళ్లాడు. పెట్రోలు డబ్బీ తెరచి తెరవగానే నిప్పుఅంటుకొని, శేషారెడ్డితప్ప మిగిలినవారందరు తక్షణం చనిపోయారు. శేషారెడ్డిని స్థానికప్రభుత్వ వైద్యశాలకు తీసుకొని వచ్చారు. కాని,ఆతడుకూడాఅర్ధరాత్రి దాటాక ప్రాణం విడిచాడు.(స్వ. వి.)

శిష్టా వెంకట్రావుగారి మృతికి సంతాపం

కాకినాడ, నవంబరు 28: కలకత్తా విమాన ప్రమాదంలో మృతినొందిన బొంబాయి ఆంధ్రప్రముఖుడు శిష్టా వెంకట్రావుగారి మృతికి పేరూరు ద్రావిడ క్షేమోదాయకసంఘ కార్యనిర్వాహకవర్గంవారు సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానంచేశారు.

'ఆనందవాణీ' పత్రికా సంపాదకుడు వి. కాళిదాసు (మద్రాసు) గారు తమ సంతాపం వెల్లడించారు.

అదే విమానప్రమాదంలో నిహతులైన అఖిలభారత వార్తాపత్రికాసంపాదకుల సమావేశాధ్యక్షుడు దేశబంధుగుప్తా, సహాయకార్యదర్శి లజ్‌పతిరాయ్‌గార్లమృతికి చీరాల పత్రికా రచయితల సంఘంవారు, విజయవాడలోని యలాఫ్ మెహరాలీ గ్రంథాలయ సభ్యులు, పశ్చిమగోదావరి జిల్లా పత్రికారచయితల సంఘంవారు సంతాప తీర్మానాలు చేశారు.

భాయిదావస్తువుల శాఖ డైరెక్టర్ మృతి : చీరాలలో దుకాణాల మూసివేత

చీరాల, నవంబరు 28: మద్రాసు ప్రభుత్వ భాయిదావస్తువులశాఖ డైరెక్టర్ పి. ఎస్. విశ్వనాథఅయ్యర్ గారి లేదిరిర ప్రముఖులు దండం పట్టి జరిగిన ప్రమాదంలో మృతినొందినందుకు జవహర్ లెక్స్‌టైల్స్ ప్రాసెసింగు డీలర్స్ సంఘంవారు నిన్న బందారు ఓబులరెడ్డిగారి అధ్యక్షతను సమావేశమై సంతాపతీర్మానం చేశారు. తమ అంగళ్ళన్నిటినీ మూసివేశారు. శ్రీ రామా టెక్స్‌టైల్స్ ప్రాసెసింగు డీలర్సు సంఘంవారుకూడా సంతాప తీర్మానంచేశారు. స్వ. వి.

పి. ఎస్. విశ్వనాథఅయ్యర్ గారికి పశ్చిమగోదావరి జిల్లా యినుము, ఉక్కుపనివారు తోహాతులర్పించారు

తెలుగు వక్తృత్వ పోటీ

మదరాసు, నవంబరు 25: మొన్న సాయంత్రం జరిగిన తెలుగు వక్తృత్వ పోటీలలో శ్రీ బాదిల్లి వెంకటేశ్వర శాస్త్రులుగారి కోలింగ్ కళ బహుమతి క్రిస్టియన్ కాలేజీ బృందమునకు చెందిన కె. బసవేశ్వరరావు, చై. వెంకటరెడ్డిగార్లకు ఇచ్చారు. కాలేజికి చెందిన కె. బసవేశ్వరరావుగారు ప్రథమ బహుమతిని లా కళాశాలకు చెందిన శ్రీ వి. వెంకటేశ్వరరావుగారు ద్వితీయ బహుమతిని పొందారు.

ఈ పోటీలకు శ్రీయుతులు కస్తూరి శేషగిరిరావు, ఎ. రంగనాథం చెట్టి, వి వెంకటశేషయ్యగార్లు జడ్జీలుగ వ్యవహరించారు.

తిరుపతిలో వక్తృత్వ పోటీలు

తిరుపతి, నవంబరు 20 : వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్న వక్తృత్వపు పోటీలు నేటితో పూర్తి అయినాయి. ప్రథమ బహుమానం లా కాలేజి విద్యార్థి సుబ్బారావుకు, ద్వితీయ బహుమానం అనంతపురం కాలేజి విద్యార్థి వీరరాఘవశర్మకు, తృతీయ బహుమానం స్వర్ణకుమారిగార్లకు వచ్చినది (స్వ. వి.)

తిరుపతిలో నాసిరకంబియ్యం పంపిణీ

తిరుపతి, నవంబరు 22 : ప్రస్తుతం యీ పట్టణంలో యిస్తున్న బియ్యం చాలా నాసిరకంగా వున్నారు. ఈ బియ్యం ఆ కారం లో చాలా చిన్నవిగావుండి, వుడికినతరువాత ఏరోవాసన వస్తుంది. రుచికూడా దుర్గంధంతున్నట్లే వుంటుంది. ఈ విషయం యిటీవల యిక్కడకువచ్చిన జిల్లా పరిషత్తు అధికారికి తెలుపగా, యీ పట్టణంలో యిస్తున్న బియ్యమే అన్నిటికంటే శ్రేష్ఠమైనదనీ చెప్పారు. అధికారులు తోక్యం కల్పించుకొని తినటానికి వుపయోగపడే బియ్యం యిప్పించాలి.

సూర్యారావుపేట వద్ద గూడ్సు బండికి ప్రమాదం

మూడు పెట్టెలు తలక్రిందులైనవి

సూర్యారావుపేట, నవంబరు 26 తిరుసూర్యారావుపేట స్టేషన్ న్యూ పేటి ఉదయం సుమారు 6-45 గంటలప్పుడు నెం 401 గూడ్సుబండికి ప్రమాదం సంభవించింది. 19 వాగన్లు తగిలించుకు పోతున్న ఈ బండిలో మూడు వాగన్లు పూర్తిగా తలక్రిందులైనాయి మరి రెండు వాగన్లుపట్టాలు తప్పివున్నాయి వాగన్లు సుమారు అరమైలు దూరం పట్టాలు తప్పి యీడ్చుకుపోయినట్లు గుర్తులు కనుపిస్తున్నాయి ప్రాణహాని ఏమీ జరుగలేదు. బండ్ల లాకపోకలకు కనీసం 24 గంటలపాటైనా అంతరాయం వుంటుంది. కొన్ని ముఖ్యమైన బండ్లనుమాత్రం వీలైతే యితర మార్గాలమీద మరలించవచ్చునని తెలుస్తున్నది

మద్రాసు-వెంకటగిరి మార్గంలో కారులో వెళ్లుతున్న ఆంధ్రపత్రిక విలేఖరి, డా॥ శే. సంబంధం గార్లు మొట్టమొదట యీ ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్లి చూడటం తటస్థించింది. (స్వ. వి.)

గ్రాండుట్రంక్ ఎక్స్‌ప్రెస్ రాయచూరుమీదుగా వెళ్లింది

మదరాసు, నవంబరు 26: ఈవాళ మదరాసునుండి బిట్రగుంటకు పోవుచుండిన గూడ్సుబండిలో ఆరుపెట్టెలు తిడ, మూసూర్పేట స్టేషనులమధ్య సుమారు 7 గంటలపుడు మదరాసు 45 మైళ్లు దూరంలో పట్టాలుతప్పి బోరగిల పడ్డాయని దక్షిణరైల్వే ప్రజా సంబంధపు ఉద్యోగి ప్రకటన తెలుపుతోంది.

ఈవాళ ఢిల్లీకిపోవ్లే గ్రాండుట్రంక్ ఎక్స్‌ప్రెస్ రాయచూరువాడి, సికింద్రాబాదులు మీదుగా త్రిప్పబడింది.

కలకత్తాలైనులో బండ్ల సరాసరి రాకపోకలు సాయంత్రానికి సాధ్యపడవచ్చునని యెంచబడుతోంది

మార్కాపురం పరిసరాల్లో 63 తులాల గంజాయి స్వాధీనం

మార్కాపురం, నవంబరు 22 : కర్నూలుజిల్లా ప్రొహిబిషన్ ఆఫీసరు ఎస్ వెంకటరెడ్డి, డిప్యూటీ ప్రొహిబిషన్ ఆఫీసరు ఎస్. సంజీవనాయుడు, ఆసిస్టెంటు ప్రొహిబిషన్ ఆఫీసరు యు. రామభద్ర రాజుగార్లు స్థానిక పోలీసు సర్కిల్ యిన్‌స్పెక్టరు వి. రామకోటిరెడ్డి గారితోనూ, సాయుధ పోలీసు సిబ్బందితోనూ ఎగువ చెరోపల్లి, మజ్జిపాలెం వెంచుకూడెం, పెద్దమంతెనాల గ్రామాలపై దాడి జరిపి 482 గంజాయి మొక్కలు, 63 తులాల గంజాయి పట్టుకొన్నారు. ఈ సందర్భంలో 8 మందిని అరెస్టు చేశారు. ఈ జిల్లాలో జరిగిన పెద్ద ప్రొహిబిషన్ కేసులో యిది ఒకటి స్వ. వి.

హిందూపురానికి రాయలసీమ అభివృద్ధి సంఘ కమిషనరాక

హిందూపురం, నవంబరు 23 : రాయలసీమ అభివృద్ధిసంఘ కమిషనరు జోసప్పగారు యిక్కడకు వచ్చి పెనుగొండ-పుముద్వతీ ప్రాజెక్టు పనులను ప్రభుత్వ ప్రాతిపదిక విద్యాశిక్షణాలయాన్ని చూచి అనంతపురం వెళ్ళారు. (స్వ. వి.)

పాపాయిపాలెం గ్రామంలో సారాబట్టీ: 6 గురి అరెస్టు

గుంటూరు, నవంబరు 21 : పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు వై. వెంకటేశ్వర్లు గారు, బాపట్ల తాలూకా పాపాయిపాలెం గ్రామంలో సారా దగ్గర ఉంచుకొన్న 6 గురిని అరెస్టుచేశారు. 6 సారా బట్టీలను పటుకొన్నారు. వయ్యి గాలన్ల సారా ఊటను నాశనం చేసి వేశారు.

భూమి ఆశచూపి దగాచేసే వారి అరెస్టు

పామర్రు, నవంబరు 21 : రు 25/- లు యిచ్చితిను సంఘంలో సభ్యుడుగా చేరిన వారికి ఎకరం భూమి యిస్తామంటూ ఆశ చూపిన ఒక సంఘం తాలూకు యిద్దరు వ్యక్తులను పోలీసులు మొన్న అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది. వీరివిచారణ యిప్పటికి రు. 3 వేలు వసూలుచేశారట. (స్వ వి)

గుంటూరు పొగాకు మార్కెటింగ్ కమిటీ

గుంటూరు, నవంబరు 20 : ఈ జిల్లాను వేరుశెనగ పంట విషయంలో కూడా ప్రధానమైనదానినిగా ప్రకటించుమని గుంటూరు పొగాకు మార్కెటింగ్ కమిటీవారు పులైల రత్నయ్యగారి అధ్యక్షతను యిటీవల సమావేశమైనప్పుడు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. మద్రాసు వాణిజ్య పంటల మార్కెటింగ్ చట్టాన్ని యీ కమిటీవారు వేరుశనగ విషయంలో కూడా అనువర్తింపచేయ అనుమతించమని కోరారు. పొగాకు బారన్లకు ఫ్యాక్టరీపట్టం అనువర్తింపచేసే పద్ధతి విరమించమని కూడా ప్రభుత్వాన్ని కోరారు 1952 బడ్జెటు, 1951 రివైజెడ్ బడ్జెటులను ఆమోదించారు. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్ర వ్యవసాయ పనిముట్ల వుత్పత్తివారుల సంఘ సర్వసభ్య సమావేశం డిసెంబరు 2 వ ఆదివారక్రమంలో గాడిచర్ల హరిసర్వోత్తమ రావుగారి అధ్యక్షతను జరుగుతుంది.

క్రీడా రంగం

క్రికెట్ పోటీలు

మదరాసు, నవంబరు 24: యం సి సి. జట్టులో జరుగు క్రికెట్ పోటీలో ఆటగాండ్రుగు సి. సి ఐ బోర్డువారిచే ఎంపికబడిన ప్రభుత్వోద్యోగులకు స్పెషల్ కాజుయల్ లీవు ఇస్తారు

రోవర్స్ కప్ ఫుట్‌బాల్ ఫైనల్

బొంబాయి 25 రోవర్స్‌కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటు ఫైనలు నందు నేడు హైద్రాబాద్ పోలీసు జట్టు, మద్రాసు వింగో జట్టును 2-0 గోలులు చేసి ఓడించారు. అట అనంతరం బొంబాయి గవర్నరు గెలుపొందిన వారికి షీల్డు బహూకరించారు.

అనంతపురం నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల సంఘసభ

అనంతపురం, నవంబరు 19 : అనంతపురం యన్. జి ఓ.ల సంఘ సర్వసభ్య సమావేశం గతివారం జరిగినది. మద్రాసు ప్రభుత్వము సెంట్రల్ పే కమిటీవారి సిఫార్సులను ఆచరణలో నుంచునట్లు చేయవలసినదిగా యూనియన్ అధ్యక్షునివద్దకు రాయబారము వెళ్లి ప్రార్థించుటకు సెంట్రల్ కమిటీవారిని కోరుచు తీర్మానించారు.

రాజ్యాంగములో నిర్వచింపబడిన మేరకు యన్. జి. ఓ.లకు బ్రతికదానికి తగినంతి వేతనమైనా ప్రభుత్వమునుండి పొందుటకు, అవసరమైనచో హైకోర్టుద్వారా చర్య గైకొనుటకు కూడా సూచింపబడింది

సెంట్రల్ కమిటీ మాజీ అధ్యక్షుడు కన్నాబట్టి మీనన్‌గారు కార్యవర్గ రాజీనామాకు ఏర్పడిన కారణములను వివరించిరి.

శ్రీ ఎ. చెన్నబసప్పగారు అధ్యక్షులుగాను, శ్రీ బి. నరసింగరావుగారు ఉపాధ్యక్షులుగను, పి. ఎ. శంకరన్‌గారు కార్యదర్శిగను, యస్. సాలమన్‌గారు కోశాధికారిగను ఎన్నుకోబడినారు. (స్వ. వి.)

తూర్పు కృష్ణాజిల్లా యన్. జి. ఓ.ల సభ

బందరు, నవంబరు 19: తూర్పు కృష్ణాజిల్లా యన్. జి. ఓ. ల సభ స్థానిక గవర్నమెంటు ట్రైనింగు స్కూలులో డి. సత్యనారాయణ మూర్తిగారి అధ్యక్షతన జరిగినది. ఎన్. జి. ఓ ల కరవుభత్యాను హెచ్చించవలసిన అవసరాన్ని గుర్తించకూడా, ద్రవ్యము లేదనే సెపతోనో, యన్. జి ఓ. ల కోర్కెను నిరాకరించినందు కు ప్రభుత్వ వైఖరిపట్ల సభవారు తీవ్ర అసమ్మతి తెలిపారు. కేంద్రప్రభుత్వం ఉద్యోగులకిచ్చు చున్న జీతములు, అలవెన్సు స్కేళ్లను మద్రాసు ప్రభుత్వముగూడా యివ్వాలని కోరారు. డిసెంబరు మొదటి వారములో, యన్. జి. ఓ.ల కోర్కెల వ్యక్తీకరణ దినము జరుపాలని తీర్మానించారు.

ప్రభుత్వం తమ కనీసకోర్కెను త్రోసి పేసినందుకు అసమ్మతి సూచకంగా యన్. జి. ఓ. సంఘ మేనేజింగ్ అధికారులు సంఘంలో తమ పదవులకు యిచ్చిన రాజీనామాలను రద్దు చేసుకోవాలని కోరారు. (స్వ. వి.)

అమలాపురంలో మునిసిపల్ వార్డుల పునర్విభజన

అమలాపురం నవంబరు 14 : మునిసిపల్ వార్డుల పునర్విభజనకై ఏర్పడ్డ తాత్కాలిక సంఘము సభ్యులు నేడు నైర్మల్ కుడుపూడి సత్యనారాయణగారి అధ్యక్షతను సమావేశమైనారు అధికార పక్షంవారు పునర్విమర్శించి పంపిన ప్రతిపాదన విషయమై నిర్ణయం వాయిదా వేయవలసిందిగా సమావేశాధ్యక్షుడు కోరగా నిర్ణయం అప్పుడే జరగాలని రమణం రామచంద్రరావు, వై. పుండరీకాక్షుంగారు పట్టుపట్టారు నైర్మల్ అందుకు సమ్మతించ నందువల్ల ఆ సభ్యులు యిద్దరు సమావేశంలోనుండి వెళ్లిపోయారు. తమ ప్రతిపాదనలను కమిషనరుకు అందచేశారు (స్వ వి)

అమలాపురంలో పిల్లల అపహరణ వార్త అబద్ధం

అమలాపురం : నవంబరు 19 : మట్టపర్తి సుబ్బయ్యగారి 12 ఏండ్ల కుమారుడు అపహరించబడినట్లు యి టీ వల పత్రికలలో వెలువడినవార్త అసత్యమని స్థానిక పోలీసు సర్కిల్ యిన్‌స్పెక్టరు వి. బాపనయ్య నాయుడుగారు మా విలేఖరితో అన్నారు

కాంగ్రెస్‌నుంచి రాజీనామాలు

తిరునల్వేలి జిల్లాబోర్డు అధ్యక్షుడు డి ఎస్. ఆదిమూలంగారు అభ్యర్థుల నిర్ణయంపట్ల అసంతృప్తితో కాంగ్రెస్ సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సభ్యుడు కొనగోట వాగిరెడ్డి, ఇతర కాంగ్రెసు సంఘాల సభ్యులు కె. కె రామలింగయ్య, పి. నారాయణరెడ్డి, ఎన్. కృష్ణారెడ్డి, చింతా వెంకట్రామయ్య ప్రభృతులు మొత్తం 15 మంది తమ కాంగ్రెసు సభ్యత్వాలు అన్నింటికీ రాజీనామాలు యిచ్చారు.

నీలం రాఘవయ్య (చీరాల) గారు కూడా కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా యిచ్చినట్లు తెలుపుతున్నారు.

బండిపాలెం గ్రామ కాంగ్రెసుఅధ్యక్షుడు కొపరగడ్డ వెంకటేశ్వర్లుగారు కాంగ్రెసునుండి రాజీనామా చేసినట్లు తెలుపుతున్నారు.

కర్నూలునుండి స్వామి నారాయణానందసరస్వతి గారు కూడా కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా చేశారు.

ఇది అంతి బాగా పని చేస్తుంది

కాబట్టి పిల్లలు చక్కగా దీన్ని కోరుతారు



ఇది రుచిలేనిది, వాసనలేనిది

కాబట్టి పిల్లలు దీన్ని తాగుతారు

స్వస్తిక్‌వారి ఔషధ ఆముదం నిర్దుష్టమైన శాస్త్రీయ పద్ధతిని తయారుచెయ్యబడింది కనుకనే బహుబలమైన సుఖవిరేచనకారి అవైన, ఇది రుచిలేనిది, వాసనలేనిది. కాబట్టి ఇది ఇంటింటా ఏరి కోరి, వాడబడుతోంది.

స్వస్తిక్ వారి
MEDICINAL CASTOR OIL
ఔషధ ఆముదం
స్వస్తిక్ ఆయిల్ మిల్సు లిమిటెడ్, వాడాలా, బొంబాయి

SOM 161

బెంగుళూరు సిటి	మదరాసు.	దేవంగిరి.
ఆర్కాట్ శ్రీనివాసారావురోడు	14, శ్రీరంగద్దు వీధి, బ్రాడ్వే	కుండిపేట.
మదర	విశాఖపట్టణం	కొచ్చిన్
నెం 13, వాడ్డువిత్రి స్ట్రీట్	20/125, కాంప్బల్ వీధి.	కర్వెట్టి రోడ్డు
హైదరాబాద్ (డక్కన్)		మెంగుళూరు.
బి, బ్లాక్ 4, సౌరహి ఉస్మాని సుల్తాన్‌బజార్		20/165, నరేష్ దాలయ్యరోడ్డు.

ఆంధ్రదేశ మంతటా
ప్రదర్శింప బడుచున్నది...
మాడర్న్ థియేటర్స్ వారి
ఆదివిన
..పూర్ణా రిలీస్..

ఈ చేతులు ఎంత చాతుర్యముతో పనిచేయుచున్నవో, అయితే...



...చాతుర్యమైన చేతులుకూడ మలినమగును!

మలినమైన చేతులలో
మలుగైయున్న అపాయమున్నది!



మలినములోని అగోచరమైన క్రిములవలన!

తరచు లైఫ్‌బాయ్‌తో కడుగండి
లైఫ్‌బాయ్ సబ్బు
మలినములోని క్రిములనుండి మిమ్ములను రక్షించును!

L 178-X82 TL